నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 27-2-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి:30 సంచిక:164 పేజీలు:6 వెల: రూ.1/-

చురక

చెయ్యిచ్చే పుచ్చుకునే
స్నేహం ఒక మిథ్య
పాలక పార్టీలకది
బ్రతుకుదెరువు విద్య.
అవసరమున్నప్పుడే
ఆత్మీయపు ప్రేమ మొలక
తీరినంక కొరిగివేసె
తలమీద బరువు పిలక

-వేల్పుల నారాయణ
9440433475

చిత్ర పరిశ్రమలో విషాదం.. గజల్ దిగ్గజం పంకజ్ ఉధాస్ మృతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:చిత్ర పరిశ్రమలో విషాదం చోటు చేసుకుంది. గజల్ దిగ్గజం, పద్మశ్రీ పంకజ్ ఉధాస్ మరణించాడు. గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఉధాస్ సోమవారం ఉదయం కన్నుమూశారు. ప్రస్తుతం ఆయన వయసు 72 ఏళ్లు.

ఉధాస్ మరణవార్తను ఆయన కుమార్తె నయాబ్ ఇన్‌స్టా వేదికగా తెలియజేశారు. 'బరువైన మృదయంతో.. దీర్ఘకాలిక అనారోగ్యం కారణంగా ఫిబ్రవరి 26వ తేదీన పద్మశ్రీ పంకజ్ ఉధాస్ మరణించిన విషయం తెలియజేయడానికి చింతిస్తున్నాము' అంటూ పోస్టు పెట్టారు. ఈ విషయం తెలుసుకున్న పలువురు ప్రముఖులు, నెటిజన్లు సోషల్ మీడియా ద్వారా ఉధాన్ మృతికి సంతాపం తెలుపుతున్నారు.

మీడియా అకాడమీ చైర్మన్‌గా కె. శ్రీనివాస్‌రెడ్డి

శుభాకాంక్షలు తెలిసిన సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 26:తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా జర్నలిస్టుల ఉద్యమ నాయకుడు, ఐజేయూ అధ్యక్షుడు కె. శ్రీనివాస్‌రెడ్డి నియమితులయ్యారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం ఆదివారం విడుదల చేసింది. శ్రీనివాస్‌రెడ్డి ఈ పదవిలో రెండేళ్లు ఉంటారు. అయిదు దశాబ్దాలకుపైగా జర్నలిజంలో ఉన్న శ్రీనివాస్‌రెడ్డి రాష్ట్ర, జాతీయ స్థాయిలో జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ ఉద్యమాల్లో క్రియాశీల పాత్ర పోషిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రెస్ అకాడమీ వ్యవస్థాపక చైర్మన్‌గా 1996 ఫిబ్రవరి 22 నుంచి 1998 ఫిబ్రవరి 21 వరకు పని చేశారు. నల్లగొండ జిల్లా నార్కెట్‌పల్లి మండలం పల్లెపహాడ్‌కు చెందిన శ్రీనివాస్‌రెడ్డి విశాలాంధ్ర పత్రికలో రిపోర్టర్‌గా జర్నలిజం వృత్తిలో ప్రవేశించారు. ప్రస్తుతం ప్రజాపక్షం పత్రిక సంపాదకులుగా వ్యవహరిస్తున్నారు. కాగా, మీడియా అకాడమీ చైర్మన్‌గా నియమితులైన కె. శ్రీనివాసరెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త చైర్మన్ జర్నలిస్టుల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయాలని ఆకాంక్షించారు. అలాగే, శ్రీనివాస్‌రెడ్డి నియామకం పట్ల టీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ హర్షం వ్యక్తం చేశారు.

కేంద్రీయ ఉత్పత్తులను ఆదరించాలి : మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్, ఫిబ్రవరి 26: అటవీ కళాశాల, పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలో శాస్త్రీయంగా పెంచుతున్న తేనెటీగల కేంద్రం నుంచి తయారు చేసిన ఆర్గానిక్ (సేంద్రియ) తేనెను అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ఆవిష్కరించారు. సేంద్రియ ఉత్పత్తులను ఆదరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రైతులకు తేనెటీగల పెంపకం, ఆదాయ అభివృద్ధిపై శిక్షణను ఇచ్చేందుకు హైదరాబాద్ శివారు ములుగులో ఉన్న ఫారెస్ట్ కాలేజీలో ప్రత్యేక తేనెటీగల పెంపకం, ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పారు.

రైతులతో పాటు ఔత్సాహిక వ్యాపారులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, మహిళలకు తేనెటీగల పెంపకంపై వారం రోజుల శిక్షణా కార్యక్రమాలను ఫారెస్ట్ కాలేజీ అందిస్తున్నది. సెంటర్ ఆధ్వర్యంలో పూర్తి సేంద్రీయ పద్ధతుల్లో అభివృద్ధి చేసిన తేనెను 'వైల్డ్ ఫ్లేవర్స్' బ్రాండ్ పేరుతో ఫారెస్ట్ కాలేజీ అందుబాటులోకి తెస్తున్నది. ములుగు ఫారెస్ట్ కాలేజీలో త్వరలో ఒక తేనె విక్రయ కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు డీన్ ప్రియాంక వర్గీస్ తెలిపారు. కార్యక్రమంలో అటవీశాఖ ముఖ్య కార్యదర్శి వాణీ ప్రసాద్, పీసీసీఎఫ్ ఆర్ఎం డోబ్రియల్, ఫారెస్ట్ కాలేజీ డీన్ ప్రియాంక వర్గీస్ పాల్గొన్నారు.

వాణిజ్య పన్నుల విభాగంలో నిర్దేశించిన టార్గెట్ పూర్తి చేయాలి

-అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం..

హైదరాబాద్ ఫిబ్రవరి 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: రాష్ట్ర వాణిజ్య పన్నులు, ప్రొహిబిషన్-ఎక్సైజ్, రిజిస్ట్రేషన్, గనులు-భూగర్భ శాఖ, రవాణా పన్నులపై సంబంధిత శాఖల అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదాయ సేకరణ వివరాలపై సీఎం ఆరా తీశారు.ఆర్థిక సంవత్సరాల వారీగా ఆదాయ సేకరణ, పన్నుల వసూళ్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వాణిజ్య పన్నుల విభాగంలో నిర్దేశించిన టార్గెట్ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎక్సైజ్ విభాగంలో అక్రమాలను అరికట్టి పూర్తి స్థాయిలో ట్యాక్స్ వసూళ్లు జరిగేలా చర్యలు తీసుకోవాలని రేవంత్ సూచించారు. రాష్ట్రంలో ఉన్న అన్ని డిస్టిలరీల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేయాలని ఆదేశించారు. బాటిల్ ట్రాకింగ్ ఉండేలా తయారీ సమయంలోనే జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. అన్ని శాఖలు సమన్వయంతో ముందుకెళ్లేలా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం రేవంత్ సూచించారు.

దాదాపుగా 41,000 కోట్ల రూపాయల విలువైన 2,000లకు పైగా రైల్వే సంబంధి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు శంకుస్థాపన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:దాదాపుగా 2,000 రైల్ వే రంగ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న వీడియో కాన్ఫరెన్సింగ్ మాధ్యం ద్వారా శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు జరపడమే కాకుండా, దేశ ప్రజల కు అంకితం చేశారు కూడా. ఆ ప్రాజెక్టుల విలువ 41,000 కోట్ల రూపాయల కు పైచిలుకు గా ఉంది. 500 రైల్ వే స్టేశను ల లో, 1500 ఇతర స్థలాల లో లక్షల కొద్దీ ప్రజలు గుమికూడి 'వికసిత్ భారత్, వికసిత్ రైల్ వేస్' కార్యక్రమం తో పాలుపంచుకొన్నారు.

ఈ సందర్భం లో ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, ఈ రోజు న జరుగుతున్న ఈ కార్యక్రమం న్యూ ఇండియా లో క్రొత్త శ్రమ సంస్కృతి కి ఒక ప్రతీక గా ఉంది అన్నారు. ''ప్రస్తుతం భారతదేశం ఏమి చేస్తున్నప్పటికీ, ఇది వరకు ఎన్నడు ఎరుగనంత వేగం తోను మరియు పెద్ద స్థాయి లోను చేస్తోంది. మనం పెద్ద పెద్ద కలల ను కంటూ, వాటి ని నెరవేర్చుకోవడం కోసం అలుపు అనేదే ఎరుగకుండా పని చేస్తాం. ఈ యొక్క సంకల్పం తాజా గా చేపట్టిన 'వికసిత్ భారత్, వికసిత్ రైల్ వే' కార్యక్రమం లో కనిపిస్తోంది" అని ఆయన అన్నారు. కార్యక్రమాల అమలు తీరు అన్నది ఇటీవల అపూర్వమైనటువంటి గతి ని అందుకొంది అని ఆయన అన్నారు. తాను జమ్ము లో మరియు గుజరాత్ లో గత కొన్ని రోజులు గా పాలుపంచుకొన్న కార్యక్రమాల ను గురించి ఆయన ప్రస్తావించారు. ఆ కార్యక్రమాల లో విద్య రంగానికి మరియు ఆరోగ్య రంగానికి సంబంధించి నటువంటి మౌలిక సదుపాయాల ను భారీ ఎత్తున విస్తరించే కార్యక్రమాల ను ఆయన ప్రారంభించారు. అదే విధం గా ఈ రోజు న కూడాను 12 రాష్ట్రాల లోని 300 కు పైగా జిల్లాల లో 550 స్టేశన్ లకు సరిక్రొత్త రూపు రేఖల ను ఇవ్వడం జరుగుతున్నది. ఉత్తర్ ప్రదేశ్ లోని గోమతి నగర్ స్టేశను ను గురించి మరియు 1500 కు పైచిలుకు రహదారులు, ఇంకా ఓవర్ బ్రిడ్జి ప్రాజెక్టుల ను గురించి ప్రధాన మంత్రి మాట్లాడారు. 'న్యూ ఇండియా' తాలూకు మహత్వాకాంక్ష మరియు సంకల్పం లు విస్తృతం గాను, వేగం గాను సాకారం అవుతున్నాయని నొక్కి చెప్పారు.

సుమారు 40,000 కోట్ల రూపాయల విలువ కలిగిన ప్రాజెక్టులు ఈ రోజు న వెలుగు చూస్తున్నాయని ప్రధాన మంత్రి అన్నారు. దేశం లో 500 రైల్ వే స్టేశన్ లను ఆధునికీకరించేందుకు సంబంధించిన పనుల ను అమృత్ భారత్ స్టేశన్ ప్రాజెక్టు లో భాగం గా కొన్ని నెలల క్రిందట మొదలు పెట్టిన సంగతి ని ఆయన గుర్తు కు తెచ్చారు. నేటి కార్యక్రమం ఈ సంకల్పాన్ని మరింత ముందుకు తీసుకు పోవడం తో పాటు భారతదేశం యొక్క ప్రగతి జోరు ఏ విధం గా ఉన్నదీ పట్టి చూపుతోంది అని ఆయన అన్నారు. ఈ రోజు న మొదలుపెట్టుకొన్న రైల్ వే ప్రాజెక్టుల కు గాను భారతదేశం పౌరుల కు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అభినందనల ను తెలియ జేశారు.

వికసిత్ భారత్ తాలూకు సిసలైన లబ్ధిదారులు యువతీ యువకులే అయినందువల్ల ఈ రోజు న చేపడుతున్న అభివృద్ధి పథకాల కు గాను భారతదేశం యొక్క యువశక్తి కి ప్రధాన మంత్రి ప్రత్యేకంగా అభినందనల ను తెలియజేశారు. ఈ రోజు న ప్రారంభించుకొంటున్న అభివృద్ధి ప్రాజెక్టు లు లక్షల కొద్దీ యువతీ యువకుల కు ఉద్యోగ అవకాశాల తో పాటు, స్వతంత్రోపాధి అవకాశాల ను కూడా అందిస్తాయి; పాఠశాలల లో చదువుకొంటున్న వారి కి కూడా మేలు చేస్తాయి అని ఆయన అన్నారు. "వికసిత్ భారత్ ఏ విధం గా రూపుదిద్దుకోవాలో నిర్ణయించేందుకు అత్యధిక స్థాయి అధికారాలు యువత పద్దే ఉన్నాయి" అని ప్రధాన మంత్రి అభివర్ణించారు. వేరు వేరు పోటీలలో యువత పాలుపంచుకోవడం ద్వారా వికసిత్ భారత్ కు సంబంధించి రైల్ వే రంగం యొక్క కలల ను సాకారం చేసినందుకు ప్రధాన మంత్రి తన కృతజ్ఞతల ను వ్యక్తం చేయడం తో పాటు ఇదే సందర్భం లో విజేతల కు అభినందనల ను కూడా తెలియజేశారు. యువతీ యువకులు కనే కలలు, వారు ఒడిగట్టే కఠోర శ్రమ మరియు ప్రధాన మంత్రి సంకల్పం కలసి వికసిత్ భారత్ తాలూకు హామీ ని నెరవేర్చుతాయి అంటూ ఆయన యువత కు భరోసా ను ఇచ్చారు.

త్వరలో ఏర్పాటు అయ్యే అమృత్ భారత్ స్టేశన్ లు ఇటు అభివృద్ధి కి, అటు వారసత్వాని కి చిహ్నాలు గా రూపుదిద్దుకొంటాయి అంటూ ప్రధాన మంత్రి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఒడిశా లోని బాలేశ్వర్ స్టేశన్ ను భగవాన్ జగన్నాథ్ దేవాలయం ఇతివృత్తం ఆధారం గా రూపొందించారు అని ఆయన తెలియజేశారు; అదే మాదిరి గా సిక్కిమ్ లోని రంగ్‌పుర్ స్టేశన్ లో స్థానిక వాస్తు కళ కొలువుదీరుతుందన్నారు. రాజస్థాన్ లోని సాంగనేర్ స్టేశన్ వదహారో శతాబ్ది కి చెందిన హ్యాండ్-బ్లాక్ ప్రింటింగ్ ను పది మంది కి చాటి చెబుతుంది; ఇక తమిళ నాడు లోని కుంబకోణం స్టేశన్ లో చోళ రాజరికం ఛాయల ను చూడవచ్చును; అలాగే అహమదాబాద్ స్టేశన్ లో మొఢేరా సూర్య మందిరం తాలూకు ముద్ర; ద్వారక స్టేశన్ లో ద్వారకాధీశ్ దేవాలయం నుండి ప్రేరణ గా స్వీకరించిన గుర్తులు; ఐటి సిటీ గురుగ్రామ్ స్టేశన్ లో సమాచార సాంకేతిక పరిజ్ఞానాన్ని తలపించేటటువంటి అలంకరణ లు ఏర్పాటు అవుతాయి అని చెప్పారు. "ఒక్క మాట లో చెప్పాలంటే అమృత్ భారత్ స్టేశన్ అనేది అది నెలకొనేటటువంటి నగరం యొక్క ప్రత్యేకతల ను ప్రపంచాని కి వివరించేది గా ఉంటుంది'' అని ప్రధాన మంత్రి అన్నారు. ఈ రైల్ వే స్టేశన్ లు దివ్యాంగుల కు మరియు సీనియర్ సిటిజన్ లకు అనుకూలమైనటువంటి ఏర్పాటుల తో కొలువుదీరనున్నాయి.

గడచిన 10 సంవత్సరాల లో అభివృద్ధి చెందిన భారతదేశాన్ని ('వికసిత్ భారత్') ఆవిష్కరించడాని కి ప్రయాసలు జరిగాయి. ప్రత్యేకించి రైల్ వే పరం గా చూసినప్పుడు ఈ మార్పు అనేది ప్రస్ఫుటం గా కనిపిస్తోంది అని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. గత 10 ఏళ్ళ లో చూసినట్లయితే గనుక ఒకప్పుడు అసాధ్యం అనుకున్న సదుపాయాలు అన్నీ కూడాను ప్రస్తుతం వాస్తవ రూపాన్ని దాల్చాయి అని ఆయన చెబుతూ, వందే భారత్ వంటి ఆధునికీకరించిన సెమీ-హైస్పీడ్ రైళు, 'అమృత్ భారత్', 'నమో భారత్', రైలు మార్గాల ను శరవేగం గా విద్యుదీకరించడం మరియు రైళ్ళ లోపల మరియు రైల్ వే స్టేశన్ ప్లాట్ ఫారమ్ లలో పరిశుభ్రత కు పెద్దపీట వేయడం వంటి అంశాల ను ఉదాహరించారు. భారతీయ రైల్ వేల లో కాపలా లేని రైల్ వే గేటులు సర్వసాధారణం గా ఏ విధం గా ఉండేదీ ఆయన ఒక పోలిక ను చెబుతూ, దీని కి భిన్నం గా ప్రస్తుతం ఓవర్ బ్రిడ్జిలు మరియు అండర్ బ్రిడ్జిలు నిరంతరాయమైనటువంటి, ప్రమాదాల కు ఆస్కారం ఉండనటువంటి విధం గా రైళ్ళ రాకపోకల కు పూచీ పడుతున్నాయి అని వివరించారు. విమానాశ్రయాల లో ఉండే తరహా ఆధునిక సదుపాయాల ను రైల్ వే స్టేశన్ లలో పేద ప్రజల మరియు మధ్య తరగతి వర్గాల కు ప్రస్తుతం అందుబాటు లోకి తీసుకు రావడం జరుగుతోంది అని కూడా ఆయన చెప్పారు.

ప్రస్తుత ప్రయాణ సౌలభ్యం పరం గా చూసినప్పుడు పౌరుల కు ప్రబల సాధనం గా రైల్ వే లు మారిపోతున్నాయి అని ప్రధాన మంత్రి అన్నారు. రైల్ వే లలో చోటుచేసుకొంటున్న పరివర్తన ను గురించి ప్రధాన మంత్రి మరింత వివరం గా మాట్లాడుతూ, దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచ వ్యాప్తం గా చూసుకొంటే పదకొండో స్థానం నుండి అయిదో స్థానాని కి ఎగబాకిన కారణంగా రైల్ వే బడ్జెటు లో ఇవాళ భారీ వృద్ధి ఉంది; రైల్ వే బడ్జెటు పదేళ్ళ క్రిందట 45,000 కోట్లు రూపాయలు గా ఉంటే ఇవాళ 2.5 లక్షల కోట్ల రూపాయల కు పెరిగింది అని ఆయన అన్నారు. ''మనం ప్రపంచం లో మూడో అతి పెద్ద ఆర్థిక మహాశక్తి గా మారామా అంటే మన బలం ఏ స్థాయి కి వృద్ధి చెందుతుందో ఒక్కసారి ఊహించండి. ఈ కారణం గా మోదీ సాధ్యమైనంత త్వరగా భారతదేశాన్ని ప్రపంచం లో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ గా తీర్చిదిద్దడాని కి పాటుపడుతున్నాడు" అని ఆయన అన్నారు.కుంభకోణాల కు తావు లేకపోవడం వల్ల మిగిలిన సొమ్ము దే ఈ ఖ్యాతి అని కూడా ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ చెబుతూ, అలా మిగిలిన సొమ్ము ను క్రొత్త రైలు మార్గాల నిర్మాణం లో వేగాన్ని రెట్టింపు చేయడం లోను, జమ్ము కశ్మీర్ నుండి ఈశాన్య ప్రాంత రాష్ట్రాల లోని క్రొత్త ప్రాంతాల కు రైల్ వే ను తీసుకు పోవడాని కి, అలాగే 2,500 కిలో మీటర్ ల మేరకు డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ పనుల కు వెచ్చించడం జరుగుతోంది అని ఆయన అన్నారు.

వచ్చే ఎన్నికలే లక్ష్యంగా 'ఇందిరమ్మ అభయం' పేరుతో ఏపీ కాంగ్రెస్ మొదటి గ్యారంటీ

అనంతపురం ఫిబ్రవరి 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: వచ్చే ఎన్నికలే లక్ష్యంగా ఏపీ కాంగ్రెస్ మొదటి గ్యారంటీ ప్రకటించింది. 'ఇందిరమ్మ అభయం' పేరుతో మొదటి గ్యారెంటీని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రకటించారు. ఈ పథకం కింద ప్రతి పేద కుటుంబానికి నెలకు రూ.5 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. మహిళా పేరు మీదనే చెక్కు పంపిణీ చేస్తామని అన్నారు. అనంతపురం పట్టణంలో ఏపీసీసీ నిర్వహించిన 'న్యాయ సాధన సభ' భారీ బహిరంగ సభలో ఆమె ఈ ప్రకటన చేశారు.''కాంగ్రెస్ పార్టీ ఈ దేశానికి పునాదులు వేసింది. మెట్టు మెట్టు కట్టుకుంటూ నిర్మాణం చేసింది. ఇదే కాంగ్రెస్ పార్టీ ఆంధ్ర రాష్ట్రం కోసం ఒక గ్యారెంటీ ఇస్తుంది. ఇంటింటికీ రూ.5 వేలు. పేద కుటుంబాలు నిర్భయంగా బ్రతికే పథకం ఇది. పేదరికం నిర్మూలన కోసం ఇందిరమ్మ అభయం. అసమానతలు తొలగింపు కోసం ఈ నూతన ఆలోచన చేశాం. ప్రతి ఇంటికి అండగా నిలబడేది ఇందిరమ్మ అభయం. ప్రతి ఇంటికి మహిళ పేరుమీదే ఈ రూ.5 వేలు ఇస్తాం. ఇంటికి దైవం ఇల్లాలు. అందుకే మహిళలకు ఈ గ్యారెంటీ. మహిళ పేరు మీదనే చెక్కు ఇస్తాం. కాంగ్రెస్ హయాంలో దివంగత వైఎస్సార్ ఎన్నో అద్భుతమైన పథకాలు అమలు చేశారు. మళ్ళీ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం. రాష్ట్రం ఏర్పడిన 10 ఏళ్లలో పది అడుగులు కూడా ముందుకు పడలేదు" అని వైఎస్ షర్మిల అన్నారు.

మెడికల్ వ్యాల్యూ టూరిజం డెస్టినేషన్‌గా హైదరాబాద్

- రాష్ట్ర వైద్యారోగ్య, మంత్రి దామోదర రాజనర్సింహ

హైదరాబాద్ ఫిబ్రవరి 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: రాష్ట్ర వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో గవర్నమెంట్ ఆఫ్ వెస్ట్రన్ ఆస్ట్రేలియా హెల్త్ మినిస్టర్ అంబర్ జెడ్ సండర్సన్, గవర్నమెంట్ ఆఫ్ వెస్ట్రన్ ఆస్ట్రేలియా డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్‌కు చెందిన ఉన్నత స్థాయి అధికారుల బృందం హైదరాబాద్‌లోని ట్రైడెంట్ హోటల్ లో సమావేశమయ్యారు. గవర్నమెంట్ ఆఫ్ వెస్ట్రన్ ఆస్ట్రేలియాలో మెడికల్, పారామెడికల్ హెల్త్ కేర్ రంగాలలో ఉన్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహతో చర్చించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో డాక్టర్ కాళోజి నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ ద్వారా నాణ్యమైన వైద్య విద్యను అందిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఏటా 8515 మెడికల్ గ్రాడ్యుయేట్స్, 6880 మంది నర్సింగ్ గ్రాడ్యుయేట్స్‌తో పాటు 22,970 మంది పారా మెడికల్ కోర్సులను విజయవంతంగా పూర్తి చేస్తున్నారని మంత్రి వెల్లడించారు. హైదరాబాద్ నగరం మెడికల్ వ్యాల్యూ టూరిజం డెస్టినేషన్‌గా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందినట్లు మంత్రి వెల్లడించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్)ద్వారా నర్సింగ్, పారామెడికల్ కోర్సులు పూర్తి చేసిన వారికి ప్రొఫెషనల్స్‌గా శిక్షణ ఇచ్చి వారు ప్రపంచంలో ఎక్కడైనా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందడానికి చర్య లు తీసుకున్నామని మంత్రి వెల్లడించారు. రాష్ట్రానికి చెందిన మెడికల్, పారా మెడికల్ కోర్సులు పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవడానికి గవర్న మెంట్ ఆఫ్ వెస్ట్రన్ ఆస్ట్రేలియాతో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి దామోదర రాజనర్సిం హ గవర్నమెం ట్ ఆఫ్ వెస్ట్రన్ ఆస్ట్రేలి యా వైద్య శాఖ మంత్రి అంబర్ జెడ్ సండ ర్సన్ కు వెల్లడించారు. ఈ సంద ర్భం గా మంత్రి దామోదర్ రాజనర్సి ంహ గవర్నమెంట్ ఆఫ్ వెస్ట్రన్ ఆస్ట్రే లియా హెల్త్ మినిస్టర్ అంబర్ జెడ్ సండర్స న్‌ను ఘనంగా సన్మానిం చారు .ఈ సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి క్రిస్టినా జడ్ చోనీగ్తూ, కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆర్ వి కర్ణన్, సీఈవో డా. విష్ణువర్ధన్ రెడ్డి, ఆయుష్ డైరెక్టర్ ప్రశాంతి, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ హైమావతి, ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సీఈవో విశాలాక్షి, డాక్టర్ వాణి డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ (అడ్మిన్), డాక్టర్ శివరామ ప్రసాద్ డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ (అకాడమిక్) నిమ్స్ డైరెక్టర్ బీరప్పలతో పాటు గవర్నమెంట్ ఆఫ్ వెస్ట్రన్ ఆస్ట్రేలియా డిపార్ట్మెంట్ ఆఫ్ హెల్త్ మినిస్టర్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ స్టేసీ హార్డ్, డిపార్ట్మెంట్ ఆఫ్ హెల్త్ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ జోడి సౌత్, ఇన్వెస్ట్మెంట్ అండ్ ట్రేడ్ కమిషనర్ ఇండియా-గల్ఫ్, ఇన్వెస్ట్ అండ్ ట్రేడ్ గవర్నమెంట్ ఆఫ్ వెస్ట్రన్ ఆస్ట్రేలియా నషీద్ చౌదరీలు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీల సత్వర పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి : మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

హైదరాబాద్, ఫిబ్రవరి 26:ప్రజావాణి అర్జీల సత్వర పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధికారులను ఆదేశిం చారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యా లయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

ప్రజావాణి కి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను మేయర్‌తో పాటు డిప్యూటీ మేయర్, కమిషనర్‌కు విన్నవించారు. వచ్చిన విన్నపాలను వారం రోజుల్లోగా పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణిలో వ్యక్తిగత సమస్యలపై ఎక్కువ విన్నపాలు వస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించిన 70 విన్నపాలు రాగా వాటిని సంబంధిత అధికారులకు పంపించారు.

ప్రజావాణికి ముందుగా కమిషనర్ రోనాల్డ్ రోజ్ ఫోన్ ఇన్ ప్రోగ్రాం ద్వారా ప్రజల నుంచి వచ్చిన విన్నపాలను సంబంధిత అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సిటీ ప్లానర్ రాజేంద్రప్రసాద్ నాయక్, అడిషనల్ కమిషనర్లు నళిని పద్మావతి, చంద్రకాంత రెడ్డి, యాదగిరి రావు, జయరాజ్ కెన్నెడీ, గీతా రాధిక, తదితరులు పాల్గొన్నారు.

తల్లికి గుండెపోటు వచ్చిన 24 గంటల్లోనే కుమారుడికి.. ఇద్దరూ మృతి

ఇది హృదయవిదారక ఘటన. తల్లి గుండెపోటుతో చనిపోయింది. తల్లి మరణాన్ని తట్టుకోలేని కుమారుడికి.. ఆమె అంత్యక్రియలు ముగిసిన కాసేపటికే గుండెపోటు వచ్చి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన మెదక్ జిల్లాలోని కౌడిపల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. కౌడిపల్లి కి చెందిన దొంత లలిత(70) ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. అదే రోజు సాయంత్రం లలిత అంత్యక్రియలు నిర్వహించారు. లలిత మృతితో ఆమె కుమారుడు నరేందర్(45) తీవ్ర ఒత్తిడికి లోనయ్యాడు. నరేందర్‌కు కూడా సోమవారం తెల్లవారుజామున గుండెపోటు వచ్చి ప్రాణాలు కోల్పోయాడు.

తల్లీకుమారుడు 24 గంటల వ్యవధిలోనే చనిపోవడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. నరేందర్ భార్యా, పిల్లల రోదన ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించింది.

31,000 మంది ఉక్రెయిన్ సైనికులు మృతి : జెలెన్‌స్కీ

కీవ్, ఫిబ్రవరి 26: రష్యా దాడి వల్ల తమ దేశానికి చెందిన 31 వేల మంది సైనికులు చనిపోయినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్‌స్కీ తెలిపారు. అయితే రెండేళ్లుగా సాగుతున్న యుద్ధంలో ఎంత మంది సైనికులు గాయపడ్డారన్న విషయాన్ని వెల్లడించబోనని జెలెన్‌స్కీ చెప్పారు. ఎందుకంటే ఆ అంశం రష్యా సైన్యానికి ఊతం ఇచ్చినట్లుగా ఉంటుందని ఆయన అన్నారు. ఇప్పటి వరకు ఉక్రెయిన్ అధికారికంగా మృతుల సంఖ్యను వెల్లడించిన సందర్భాలు తక్కువే. కానీ కొందరి అంచనాల ప్రకారం ఆ సంఖ్య భారీగానే ఉంటుందని భావిస్తున్నారు.

ఆదివారం జెలెన్‌స్కీ మృతుల వివరాలను వెల్లడించారు. మృతుల సంఖ్యపై రష్యా తప్పుడు సమాచారం ఇస్తోందని, అందుకే మృతి చెందిన ఉక్రెయిన్ సైనికుల సంఖ్యను ప్రకటించినట్లు జెలెన్‌స్కీ చెప్పారు. తాజా యుద్ధంలో ఇప్పటి వరకు 31000 మంది ఉక్రెయిన్ సైనికులు చనిపోయారని, మూడు లక్షలో లేక లక్షన్నరో కాదు అని ఆయన అన్నారు. పుతిన్ బృందం చెబుతున్నది నిజం కాదు అని, కానీ తమకు జరిగిన నష్టం తీవ్రమైందే అని ఆయన అన్నారు.యుద్ధంలో సాధారణ పౌరులు చనిపోయిన సంఖ్యను ఆయన వెల్లడించలేదు. కానీ రష్యా ఆక్రమిత ఉక్రెయిన్ భూభాగంలో వేల సంఖ్యలో పౌరులు మృతిచెందినట్లు భావిస్తున్నామని అన్నారు. హత్యకు గురైనవారు, వేధింపులకు గురైనవారు, డిపోర్టేషన్‌కు గురైనవారి సంఖ్య తెలియదన్నారు.

రష్యా దాడిలో సుమారు 70 వేల

స్వచ్ఛంద సంస్థలు దేశాభివృద్ధి వేదికలు

(27 ఫిబ్రవరి "ప్రపంచ ఎన్‌జీఓల దినం" సందర్భంగా)

ప్రపంచ మానవాళి సామాజిక, ఆర్థిక, పర్యావరణ సవాళ్లకు ధీటైన సమాధానాలను వెతుకుతూ, ప్రజల సమగ్రాభివృద్ధిలో ప్రభుత్వేతర సంస్థల ప్రాధాన్యాలను వివరిస్తూ, అలాంటి సంస్థలను ప్రోత్సహించడం, గుర్తించడం అనే లక్ష్యాలతో ప్రతి ఏట 27 ఫిబ్రవరి రోజున ప్రపంచ దేశాలు "ప్రపంచ ప్రభుత్వేతర సంస్థల దినం (వరల్డ్ నాన్-గవర్నమెంటల్ ఆర్గనేజేషన్ డే) పాటించుట ఆనవాయితీగా మారింది. లాభాపేక్షలేని, దాతృత్వ, పౌరసమాజ సంస్థలు ప్రభుత్వంతో సంబంధం లేకుండా సమాంతర వ్యవస్థలుగా సమాజాభివృద్ధికి కృషి చేస్తున్న సంఘాలను ఎన్‌జిఓలుగా పిలుస్తాం. ప్రపంచ ఎన్‌జీఓల దినం - 2024 నినాదంగా "సుస్థిర భవిత నిర్మాణం : ఐరాస నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు-2030ను చేరడానికి ఎన్‌జీఓల చొరవ" అనబడే అంశాన్ని తీసుకొని విస్తృత ప్రచారం చేయడానికి ఏర్పాట్లు చేశారు. ప్రపంచ మానవాళికి సవాళు విసురుతున్న పలు సమస్యలకు ప్రభుత్వేతర సంస్థలు (ఎన్‌జీఓ) చూపిస్తున్న పరిష్కారాలను ప్రస్తుతిస్తూ ప్రపంచ సుస్థిరాభివృద్ధి మాత్రమే ధ్యేయంగా సేవలను అందిస్తున్న ఎన్‌జీఓల అంకితభావాన్ని గుర్తించడం మానవాళి కనీస కర్తవ్యంగా భావించాలి.

ఎన్‌జిఓలు చేస్తున్న విస్తృత కృషి:

ప్రపంచవ్యాప్తంగా 10 మిలియన్ల ఎన్‌జీఓల ద్వారా 50 మిలియన్ల స్వచ్ఛంద కార్యకర్తలు నేడు ప్రపంచ దేశాల్లో సేవలను అందిస్తున్నారు. 2030 నాటికి 20 మిలియన్ల ఎన్‌జీఓలు, 100 మిలియన్ల కార్యకర్తలు నిరంతరం అందించనున్నారని అంచనా వేస్తున్నారు. భారత్‌లో 1.87 లక్షల ఎన్‌జీఓలు నమోదు కాగా అత్యధికంగా యూపీలో 26,270 ఎన్‌జీఓలు, మహారాష్ట్రంలో 24,784 సంస్థలు రిజిస్టర్ అయ్యాయి. లాభాపేక్ష రహితంగా పలు ఎన్‌జిఓలు ప్రపంచ దేశాల్లో నిస్వార్థ సేవలను అవసరార్థులకు చేయడం నిరంతరంగా జరుగుతున్నది. ప్రభుత్వ యంత్రాంగాలతో సంబంధం లేకుండా సమాంతర వ్యవస్థలుగా నాన్-ప్రాఫిట్ ఆర్గనైజేషన్స్ అనుక్షణం సాధన చేస్తున్నాయి. మానవ హక్కుల పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణ, పేదరిక నిర్మూలన, సుస్థిరాభివృద్ధి, విద్యా వితరణ, ప్రజారోగ్య వసతుల కల్పన, శాంతి స్థాపనకు దోహదపడడం, సంక్షోభాల పరిష్కారం లాంటి పలు ప్రజాహిత కార్యక్రమాలను ఏన్‌జిఓలు నిర్వహిస్తున్నాయి. సామాజిక ఔత్సాహిక వేత్త "మార్సిస్ లియోర్స్ స్కర్మనిస్" అనబడే వ్యక్తి చొరవతో 2009లో ప్రపంచ ఎన్‌జిఓల దినం ప్రారంభమైంది. 2014లో ఐరాస, యూరోపియన్ యూనియన్‌ల చొరవతో ప్రపంచ ఎన్‌జీఓల దినం ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా మారింది.

ప్రపంచ ఎన్‌జీఓల దినం కార్యక్రమాలు:

ప్రభుత్వాలు, మానవ సంఘాలు, పౌర సమాజం, విద్యావేత్తలు తదితరులు కలిసి ఎన్‌జీఓలను సన్మానించడం, సేవలను ప్రస్తుతించడం, వారి పాత్రను సామాన్యులకు తెలియజేయడం, ఎన్‌జీఓలతో కలిసి పని చేయడం లాంటి కార్యక్రమాలను ఈ వేదికలు చర్చిస్తాయి. ఎన్‌జీఓలకు ఆర్థిక వనరులను కల్పించడం, పాలసీల్లో సానుకూల మార్పులు చేయడం, స్వచ్ఛంద కార్యకర్తలను పెంచడం, ప్రపంచ దేశాల్లో అవగాహనలు కల్పించడం లాంటి కార్యలను చేపట్టడం మంచిది. ప్రపంచ దేశాల్లో సుస్థిరాభివృద్ధి విస్తరణలు, సకారాత్మక మార్పులకు ఉత్ప్రేరకాలుగా పని చేయడం, శాస్త్రసాంకేతికతను సమాజ హితానికి వినియోగించడం, ప్రపంచ స్థాయి సంస్థల సహకారం తీసుకోవడం, పౌరసమాజాన్ని బలోపేతం చేయడం, స్థానిక సమస్యలను పరిష్కరిస్తూ ప్రపంచ శాంతికి ఊతం ఇవ్వడం, డొనేషన్స్ (విరాళాలు) ఇవ్వడం లాంటి ప్రజాహిత కార్యక్రమాలను స్వచ్ఛంద ఎన్‌జీఓలు నిర్వహించడం ముదావహం.

1945లో ఐరాస తీసుకున్న నిర్ణయంతో "నాన్-గవర్నమెంటల్ ఆర్గనైజేషన్" అనే పేరును ఖరారు చేశారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు అనుభవిస్తున్న సమస్యలకు పరిష్కారాలను ప్రభుత్వాలు మాత్రమే చేయలేవని తెలిసిన సందర్భంలో సమాంతర వ్యవస్థలుగా ఎన్‌జిఓలు తమకు తోచిన సహాయాలను స్వచ్ఛందంగా, లాభాపేక్ష లేకుండా అంకిత భావంతో చేయడాన్ని హర్షిస్తూ వారికి మన చేయూతను ఇద్దాం, సుస్థిరాభివృద్ధికి బాటలు వేద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి, 99497 00037

రా మార్కెట్ కమిటీ చైర్మన్ రేస్‌లో పరికపల్లి

- శీనన్న అనుచరుడిగా మంచి గుర్తింపు
- 2015 నుండి పొంగులేటితో ప్రయాణం
- సేవా కార్యక్రమాల్లో తనది ప్రత్యేక గుర్తింపు
- కలెక్టర్ ఆర్.వి కర్ణన్ చేతుల మీదుగా ఉత్తమ సర్పంచ్ అవార్డు తీసుకున్న పరికపల్లి శ్రీనివాస్

ఖమ్మం, ఫిబ్రవరి 26(నేటినిజం ప్రతినిధి): వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి.. పొంగులేటి ముఖ్య అనుచరుడు పరికపల్లి శ్రీనివాస్ ఆశిస్తున్నట్లు సమాచారం..బీసీ వర్గానికి చెందిన పరికపల్లి శ్రీనివాస్ 2015 నుంచి పొంగులేటితో ప్రయాణం మొదలు పెట్టాడు శీనన్న ఆశీస్సులతో 2019లో పెద్దమునగాల గ్రామ సర్పంచ్ గా పోటీచేసి 559 భారీ మెజారిటీతో గెలుపొందారు. అతని మంచితనాన్ని మెచ్చుకొని అతను చేసేటువంటి సేవలను గుర్తించి 2020లో దిశ కమిటీ సభ్యుడిగా ఎంపికయ్యారు, 2021లో బీఆర్ఎస్ పార్టీ కొనిజర్ల మండల ప్రధాన కార్యదర్శిగా కొనసాగారు. గ్రామ పంచాయతీలో ఆయన చేసినటువంటి అభివృద్ధి పనులు, సేవలను గుర్తించిన అప్పటి ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ చేతుల మీదుగా ఉత్తమ గ్రామ పంచాయతీ సర్పంచ్ అవార్డు గ్రహీతగా శాలువాతో సన్మానించి సత్కరించారు. శీనన్నకి నమ్మిన బంటుగా పొంగులేటికి వీరాభిమానిగా మండలంలో మంచి పేరు గుర్తింపు ఉన్న నాయకుడు పరికపల్లి శ్రీనివాస్ ఏప్పుడు అందరికి అందుబాటులో ఉండే నాయకుడు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలిగిన ఆరోగ్యపరంగా కానీ, ఆర్థికపరంగా కానీ నేనున్నానంటూ భరోసానిచ్చి ఆర్థిక సాయం చేయడం లో ముందుంటాడు. అతను చేసే మంచి పనులను పార్టీ గుర్తించి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అనుచరుడిగా పేరున్న పరికపల్లి శ్రీనివాసరావుకి వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కట్టబెట్టనుంది. 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ గెలుపు కై కృషి చేసి కీలక పాత్ర పోషించారు.

ఇంటర్మీడియట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి-జిల్లా ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ

మెదక్, ఫిబ్రవరి 26(నేటినిజం ప్రతినిధి):ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఫిబ్రవరి 28 నుండి మార్చ్ 16 వరకు జరగనున్నాయి. ఇందుకుగాను జిల్లాలో 30 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది.

జనరల్ విభాగం లో 13 ,172 విద్యార్థులు, ఒకేషనల్ విభాగం లో 656 విద్యార్థులు పరీక్షలు హాజరు కానున్నారు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యం లోని హై పవర్ కమిటీ తో పాటు జిల్లా పరీక్షల కమిటీ ఈ పరీక్షలను పర్యవేక్షించడం జరుగుతుంది. పరీక్షలను సజావుగా నిర్వహించడానికి అన్ని పరీక్షా కేంద్రాలలో సి సి కెమెరాలను ఏర్పాటు చేసాము. ప్రతి రోజు ఉదయం 9 నుండి 12 గంటల వరుకు పరీక్షలు జరుగుతాయి.

ఈ సారి కూడా నిమిషం నిబంధన అమలు లో ఉంటుందని, విద్యార్థుల ందరూ 8 గంటల వరకు పరీక్షా కేంద్రాల కు చేరుకోవాలని, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సత్యనారాయణ తెలిపారు.

పరీక్షలను పర్యవేక్షించడానికి జిల్లా పర్యవేక్షణ కమిటీ తో పాటు, ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం , నాలుగు సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థులందరూ తమ హాల్ టికెట్స్ నెట్ సెంటర్ నుండి కూడా పొందవచ్చని జిల్లా విద్యాది . కారి తెలిపారు.

పరీక్షలలో విద్యార్థులు ఎవరికీ కూడా ఎలక్ట్రానిక్ చేతి గడియారాలు, మొబైల్ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతి లేదని తెలిపారు.

పరీక్షలకు సంబంధించి ఏవైనా సందేహాలుంటే జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయం హెల్ప్ లైన్ కంట్రోల్ రూమ్ నెంబర్ 9603615652 /76710333232 సంప్రదించాలని తెలిపారు

. ఇంటర్ పరీక్షలలో ఒత్తిడిని ఎదుర్కోవడానికి టెలి మానస్ కార్యక్రమం లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫోన్ నెంబర్ 14416 / 180091441655 కి కాల్ చేసి మానసిక నిపుణుల ద్వారా కౌన్సిలింగ్ పొందవచ్చని పేర్కొన్నారు.

పరువు నష్టం కేసులో తప్పును అంగీకరించిన కేజ్రీవాల్..

-చర్యలు తీసుకోవద్దని సుప్రీం కోర్టు ఆదేశం

న్యూ డిల్లీ ఫిబ్రవరి 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);కేజ్రీవాల్ పిటిషన్‌పై నేడు సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. విచారణలో భాగంగా పరువుకు భంగం కలిగించేలా ఉన్న ఆ వీడియోను రీట్వీట్ చేయడం పొరపాటు అని, కేసును మూసివేయాలని కేజ్రీవాల్ కోరారు. ఈ మేరకు కేజ్రీవాల్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ న్యాయస్థానానికి తెలిపారు. కేజ్రీవాల్ తన తప్పును అంగీకరించినందున ఈ కేసులో ఫిర్యాదుదారుని సూచనను సుప్రీంకోర్టు కోరింది. ఫిర్యాదుదారు తరపు న్యాయవాది రాఘవ్ అవస్థీ కూడా దీనికి అంగీకరించారు. దీంతో ఈ కేసులో కేజ్రీవాల్‌పై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని ట్రయల్ కోర్టును సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను మార్చి 11కి వాయిదా వేసింది. 2018 పరువు నష్టం కేసు లో ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు ఊరట లభించింది. యూట్యూబర్ ధ్రువ్ రాథీ వీడియోను రీట్వీట్ చేసిన కేసులో కేజ్రీవాల్‌పై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని ట్రయల్ కోర్టును సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఈ మేరకు కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్ విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. కాగా, యూట్యూబర్ ధ్రువ్ రాథీ 2018 మే నెలలో రూపొందించినట్లు చెబుతున్న ఓ వీడియోను కేజ్రీవాల్ తిరిగి ట్వీట్ చేశారు. దీంతో ఆయనపై క్రిమినల్ కేసు దాఖలైంది. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. ఒకరిని కించపరిచేలా ఉన్న వీడియోను ఇతరులకు పంపడం కూడా పరువునష్టం చట్టం కింద నేరమే అవుతుందని, అలాంటి విషయాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేసింది. ట్రయల్ కోర్టు సమన్లను కొట్టివేయడానికి నిరాకరించింది. దీనిపై కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

రాబోయే రోజుల్లో పిల్లలు కోడింగ్ నేర్చుకోవాల్సిన అవసరం ఉండదు

- జాబ్ మార్కెట్‌పై ఏఐ ప్రభావం ఉంటుంది
- ఎన్విడియా సీఈవో జెన్సన్ హువంగ్

న్యూ డిల్లీ ఫిబ్రవరి 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);2022 నవంబర్‌లో ఓపెన్‌ఏఐ చాట్‌జీపీటీని లాంఛ్ చేసిన సమయంలో ఏఐ చాట్‌బాట్ సామర్థ్యాలకు ఫిదా అయ్యారు. లేటెస్ట్ టెక్నాలజీ హాట్ డిబేట్‌గా మారింది. చాట్‌జీపీటీతో జనరేటివ్ ఏఐ నూతన శిఖరాలకు చేరడంతో గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి టెక్ దిగ్గజాలు సైతం తమ సొంత చాట్‌బాట్స్‌ను క్రియేట్ చేశాయి. భవిష్యత్ ఏఐదే అని తేల్చేశారు. బిల్ గేట్స్, సత్య నాదెళ్ల, సుందర్ పిచాయ్, సాం అల్ట్మన్ వంటి టెక్ దిగ్గజాలు జాబ్ మార్కెట్‌పై ఏఐ ప్రభావాన్ని పసిగట్టారు. అయితే ఏఐ పలు అవకాశాలను సృష్టిస్తుందని కొందరు చెబుతుండగా, లక్షలాది కొలువులు లేటెస్ట్ టెక్నాలజీ ఫలితంగా కనుమరుగవుతాయని మరికొందరు వాదిస్తున్నారు. ఇక ఎన్విడియా సీఈవో జెన్సన్ హువంగ్ కూడా జాబ్ మార్కెట్‌పై ఏఐ ప్రభావం ఉంటుందని స్పష్టం చేశారు. లేటెస్ట్ టెక్నాలజీతో ఎవరైనా ప్రోగ్రామర్ అవుతారని, రాబోయే రోజుల్లో పిల్లలు కోడింగ్ నేర్చుకోవాల్సిన అవసరం ఉండదని హువంగ్ చెప్పుకొచ్చారు. ప్రతి ఒక్కరికీ శిక్షణ ఇచ్చి నైపుణ్యాలను అలవరుచుకునేలా చేయాలని పిలుపు ఇచ్చారు. ఓ దశాబ్దం కిందట ప్రతి ఒక్కరూ కోడింగ్ నేర్చుకోవాలని చెబుతుండేవారని, కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా తారుమారైందని చెప్పారు. ఏఐ రాకతో ప్రతి ఒక్కరూ ప్రోగ్రామరేనని, పిల్లలు కోడింగ్ ఎలా చేయాలని నేర్చుకోవాల్సిన పని లేదని అన్నారు. ప్రోగ్రామింగ్ భాష మానవీయంగా ఉండేలా టెక్నాలజీని క్రియేట్ చేయడం తమ బాధ్యతని ఆయన పేర్కొన్నారు. ప్రజలు ఏం చెప్పదలుచుకున్నారనేది కంప్యూటర్ అర్థం చేసుకునే క్రమంలో ఇక ఎవరూ సీ++, జావా వంటి కోడింగ్ భాషల అవసరం ఎంతమాత్రం లేదని అన్నారు. ఇది ఏఐ సృష్టించే అద్భుతమని ఆయన ప్రశంసించారు.

గుజరాత్‌లోని ద్వారకలో రూ.4150 కోట్లకు పైగా విలువ చేసే పలు అభివృద్ధి పథకాలకు శంకుస్థాపన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:ఆయన ఆదేశాలను పాటించాను. నా బాధ్యతను నిర్వర్తించాను" అని ప్రధాన మంత్రి తన పేర్కొన్నారు. వంతెనకు అమర్చిన సోలార్ ప్యానెళ్ల ద్వారా లైటింగ్ కోసం విద్యుత్ ఉత్పత్తి అవుతుందని ఆయన చెప్పారు. సుదర్శన్ సేతులో మొత్తం 12 టూరిస్ట్ గ్యాలరీలు ఉన్నాయని, సముద్రం విస్తారమైన వీక్షణను అందిస్తుందని ఆయన తెలిపారు. "నేను ఈ రోజు ఈ గ్యాలరీలను సందర్శించాను. ఇది నిజంగా సుదర్శనీయం" అని ప్రధాని మోదీ అన్నారు. స్వచ్ఛత మిషన్ పట్ల ద్వారక ప్రజల కు ఉన్న నిబద్ధతను ప్రధాన మంత్రి ప్రశంసించారు. ప్రపంచ ష్టష్టిని ఆకర్షిస్తున్న పరిశుభ్రత స్థాయిని కాపాడాలని కోరారు.

న్యూ ఇండియాపై తాను ఇచ్చిన హామీపై వ్యతిరేకతను ప్రస్తావించిన ప్రధాన మంత్రి, ప్రజలు తమ కళ్లముందే నవభారత ఆవిర్భావాన్ని చూస్తున్నారని అన్నారు. రాజకీయ సంకల్పం లేకపోవడం, వారసత్వ రాజకీయాల స్వార్థంతో పేదలను ఆదుకోవడానికి ఇష్టపడకపోవడం వల్ల ఇది ఇంతకుముందు సాధ్యపడలేదని ఆయన అన్నారు. ఇది వికసిత్ భారత్ గొప్ప లక్ష్యాల కోసం ఆర్థిక వ్యవస్థ పరిమాణాన్ని చిన్నదిగా ఉంచిందని ఆయన అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో జరిగిన కుంభకోణాలను ఆయన తప్పుబట్టారు.

2014లో తాను అధికారంలోకి వచ్చినప్పుడు దేశాన్ని ఎవరూ దోచుకోనివ్వబోమని ఇచ్చిన హామీని ప్రధాని గుర్తు చేశారు. గత ప్రభుత్వాల హయాంలో జరిగిన వేల కోట్ల కుంభకోణాలన్నీ ఇప్పుడు ఆగిపోయాయని, పదేళ్లలో దేశం 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందన్నారు. తత్ఫలితంగా ఒకవైపు దైవ విశ్వాసం, తీర్థయాత్రల ప్రదేశాలు పునఃప్రారంభమవడాన్ని, మరోవైపు మెగా ప్రాజెక్టుల ద్వారా నవభారతాన్ని అభివృద్ధి చేయడాన్ని చూడొచ్చని ప్రధాని అన్నారు. సుదర్శన్ సేతు, గుజరాత్ కేంద్రంగా ఉన్న భారతదేశపు పొడవైన కేబుల్ ఆధారిత వంతెన, ముంబైలో దేశంలోనే పొడవైన సముద్ర వంతెన, జమ్మూ కాశ్మీర్ లోని చీనాబ్ పై నిర్మించిన అద్భుతమైన వంతెన, తమిళనాడులో భారతదేశపు మొదటి నిలువు లిఫ్ట్ బ్రిడ్జి అయిన న్యూ పంబన్ వంతెన, అస్సాంలో భారతదేశపు పొడవైన నదీ వంతెనను ఆయన ఉదాహరణలుగా ఇచ్చారు. "ఇటువంటి ఆధునిక కనెక్టివిటీ సంపన్నమైన, బలమైన దేశాన్ని నిర్మించడానికి మార్గం" అని ఆయన అన్నారు.

దేశంలో టూరిజం వృద్ధికి కనెక్టివిటీ ప్రాముఖ్యతను వివరించిన ప్రధాన మంత్రి, మెరుగైన కనెక్టివిటీ కారణంగా గుజరాత్ పర్యాటక కేంద్రంగా మారిందని వివరించారు. గుజరాత్ కొత్త ఆకర్షణ గురించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, ప్రస్తుతం గుజరాత్ లో 22 అభయారణ్యాలు, నాలుగు జాతీయ పార్కులు ఉన్నాయన్నారు. వేల సంవత్సరాల పురాతన ఓడరేవు నగరం లోథాల్ గురించి ప్రపంచవ్యాప్తంగా చర్చించబడింది. నేడు అహ్మదాబాద్ నగరం, రాణి కీ వావ్, చంపానేర్ ధోలావీరా ప్రపంచ వారసత్వ సంపదగా మారాయి. శివరాజ్పూర్ ద్వారకాలోని బ్లూ ఫ్లాగ్ బీచ్. ఆసియాలోనే అతి పొడవైన రోప్ వే గిర్నార్ లో ఉంది. ఆసియా సింహాలకు గిర్ అడవి మాత్రమే ఆవాసం. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన సర్దార్ సాహెబ్ స్టాచ్యూ ఆఫ్ యూనిటీ ఏక్తా నగర్ లో ఉంది. ఈ రోజు రానోత్సవ్ సందర్భంగా ప్రపంచం నలుమూలల నుండి పర్యాటకుల జాతర నిర్వహించబడుతుంది. కచ్ లోని ధోర్డో గ్రామం ప్రపంచంలోని ఉత్తమ పర్యాటక గ్రామాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. దేశభక్తికి, పర్యాటకానికి నాడబెట్ ఒక ముఖ్యమైన కేంద్రంగా మారుతోంది.

'వికాస్ భీ విరాసత్ భీ' మంత్రానికి అనుగుణంగా విశ్వాస కేంద్రాలను అప్ గ్రేడ్ చేస్తున్నామని తెలిపారు. ద్వారకా, సోమనాథ్, పావగఢ్, మోఢేరా, అంబాజీ వంటి అన్ని ముఖ్యమైన పుణ్యక్షేత్రాలలో సౌకర్యాలను అభివృద్ధి చేశారు. భారతదేశాన్ని సందర్శించిన ప్రతి ఐదవ పర్యాటకుడు గుజరాత్ ను సందర్శిస్తున్నాడని ఆయన అన్నారు. గత ఏడాది ఆగస్టు వరకు 15.5 లక్షల మంది పర్యాటకులు గుజరాత్ కు వచ్చారు. ఈ-వీసా సౌకర్యాలు కూడా గుజరాత్ కు పర్యాటకులను ఆకర్షిస్తున్నాయని ఆయన చెప్పారు."సంకల్పం ద్వారా సాధించడానికి సౌరాష్ట్ర భూమి ఒక పెద్ద ఉదాహరణ" అని ప్రధాన మంత్రి అన్నారు, ఈ ప్రాంతంలో ప్రతి సందర్శన కొత్త శక్తిని ఎలా నింపుతుందో నొక్కి చెప్పారు. సౌరాష్ట్ర ప్రజలు ప్రతి నీటి బొట్టు కోసం పరితపించి వలస వెళ్లాల్సిన దుర్భర పరిస్థితులను గుర్తు చేసుకున్న ప్రధాని సౌనీ యోజన ద్వారా సౌరాష్ట్ర లోని వందలాది గ్రామాలకు సాగు, తాగు నీటి సరఫరా కోసం 1300 కిలోమీటర్ల మేర పైపులైన్లు వేయ దానికి శ్రీకారం చుట్టారు. రానున్న సంవత్సరాలలో గుజరాత్ తో పాటు సౌరాష్ట్ర ప్రాంతం మొత్తం కొత్త విజయ శిఖరాలను చేరుకుంటుందని ప్రధాని విశ్వాసం వ్యక్తం చేశారు. 'ద్వారకాధీష్ ఆశీస్సులు మనపై ఉన్నాయి. మనం కలిసి విక సిత్ సౌరాష్ట్ర, విక్సిత్ గుజరాత్ లను తయారు చేస్తాం" అని ప్రధాని మోదీ తన ప్రసంగాన్ని ముగించారు. గుజరాత్ ముఖ్య మంత్రి శ్రీ భూపేంద్ర పటేల్ , పార్లమెంట్ సభ్యుడు శ్రీ సి.ఆర్ పాటిల్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

సుమారు రూ.980 కోట్ల వ్యయంతో నిర్మించిన ఓఖా ప్రధాన భూభాగాన్ని, బేట్ ద్వారకా ద్వీపాన్ని కలిపే సుదర్శన్ సేతును ప్రధాని జాతికి అంకితం చేశారు. ఇది దేశంలో 2.32 కి.మీ. అత్యంత పొడవైన కేబుల్ స్టేడ్ వంతెన 2.32 కి.మీ. సుదర్శన్ సేతు ఒక ప్రత్యేకమైన డిజైన్ ను కలిగి ఉంది, ఇది శ్రీమద్భగవద్గీత శ్లోకాలు , రెండు వైపులా భగవాన్ కృష్ణుడి చిత్రాలతో అలంకరించబడిన ఫుట్ పాత్ ను కలిగి ఉంది. ఫుట్ పాత్ పైభాగంలో సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేసి ఒక మెగావాట్ విద్యుత్ ను ఉత్పత్తి చేస్తున్నారు. ఈ వంతెన రవాణాను సులభతరం చేస్తుంది. ద్వారకా, బేట్-ద్వారకా మధ్య ప్రయాణించే వారి సమయాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. వంతెన నిర్మాణానికి ముందు, యాత్రికులు బేట్ ద్వారక చేరుకోవడానికి పడవ రవాణాపై ఆధారపడవలసి వచ్చేది. ఈ ఐకానిక్ వంతెన దేవభూమి ద్వారక కు ప్రధాన పర్యాటక ఆకర్షణగా ఉంటుంది.

ప్రస్తుతమున్న ఆఫ్ షోర్ లైన్లను మార్చడం, ప్రస్తుతం ఉన్న పైప్ లైన్ ఎండ్ మానిఫోల్డ్ (పిఎల్ఇఎమ్)ను విడిచిపెట్టడం, మొత్తం వ్యవస్థను (పైప్ లైన్ లు, పిఎల్ ఇఎమ్ లు, ఇంటర్ కనెక్టింగ్ లూప్ లైన్) సమీపంలోని కొత్త ప్రదేశంలో మార్చడం వంటి అంశాలతో కూడిన పైప్ లైన్ ప్రాజెక్టును వడినార్ వద్ద ప్రధాన మంత్రి అంకితం చేశారు. రాజ్ కోట్-ఓఖా, రాజ్ కోట్-జెతల్సర్-సోమనాథ్,జెతల్సర్-వాన్జాలియా రైల్ విద్యుదీకరణ ప్రాజెక్టులను కూడా ప్రధాని జాతికి అంకితం చేశారు.

ఎన్ హెచ్ -927డి లోని ధోరాజీ-జమ్మనోర్నా-కలవాడ్ సెక్షన్ విస్తరణకు, జామ్ నగర్ లో రీజనల్ సైన్స్ సెంటర్; జామ్ నగర్ లోని సిక్కా థర్మల్ పవర్ స్టేషన్ లో ఫ్లూ గ్యాస్ డీసల్ఫరైజేషన్ (ఎఫ్ జీడీ) వ్యవస్థ ఏర్పాటు కు ప్రధాని శంకుస్థాపన చేశారు.

ఆటో బోల్తా.. మహిళా ఉపాధ్యాయులకు గాయాలు

అనంతపురం, ఫిబ్రవరి 26: అనంతపురం నుంచి వెళ్తున్న ఆటో పాల్తూరు సమీపంలో ఇవాళ ఉదయం బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో పలువురు మహిళా ఉపాధ్యాయులు గాయపడ్డారు.

అనంతపు రంలో కాపురం ఉంటూ పాల్తూరు పరిసర ప్రాంతాల్లో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులు ప్రతి రోజూ పాఠశాలలకు ఆటోల్లో వచ్చి వెళ్తుంటారు.

ఈ నేపథ్యంలోనే ఇవాళ ఉదయం కూడా పాఠశాలలకు బయలుదేరారు.

కాసేపట్లో పాల్తూరు చేరుకుంటారనగా వారు ప్రయాణిస్తున్న ఆటో ప్రమాదవశాత్తు బోల్తా కొట్టడంతో అందరూ బిగ్గరగా కేకలు వేశారు. ఆటోలో నుంచి దూకేసి ప్రాణాలు కాపాడుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి కార్యాలయము

మెదక్, ఫిబ్రవరి 26(నేటినిజం ప్రతినిధి):మెదక్ జిల్లా యందు జిల్లా షెడ్యూల్ కులాల విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేయునది ఏమనగా హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ రామంతాపూర్ లో 2024-25 విద్యా సం॥ లో వ తరగతి ఇంగ్లీష్ మీడియంలో (1) ప్రవేశం కొరకు ధరఖాస్తులు ఆహ్వానించనైనది, విద్యార్థిని, విద్యార్థులు తేది: 01-06-2017 నుండి 31-05-2018 లోపు జన్మించిన వారై ఉండవలెను. ఆసక్తి గల వారు పూర్తి వివరాలతో కూడిన ధరఖాస్తు ఫారం నింపి రెండు ఫోటోలతో పాటు సంభంధిత తహశీల్దార్ చే దృవీకరించబడిన మీ- సేవ నుండి కులము, ఆదాయం, నివాస ధృవీకరణ సర్టిఫికేట్ మరియు పుట్టిన తేదీ దృవీకరణ పత్రంతో పాటు తల్లిదండ్రుల యొక్క సం? ఆదాయం గ్రామ పరిధిలో రూ.1,50,000/- మరియు పట్టణ పరిధిలో రూ. 2,00,000/- మించి ఉండరాదు. ఒరిజినల్ దృవీకరణ పత్రములు విధిగా జతపరచవలెను. ధరఖాస్తు ఫారములు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయము, ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ కాంప్లెక్స్ మెదక్ జిల్లా కార్యాలయపు నుండి పని వేళలో ఉచితంగా పొందగలరు.

దరఖాస్తుల తేదీ:12-03-2024, నాడు సాయంత్రం 5 గంటలకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయములో స్వీకరించవలెను. అదే విధంగా తేదీ: 15-03-2024, రోజున ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ మెదక్ గారి అధ్వర్యంలో లాటరీ పద్ధతి ద్వారా విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో మరియు ఎంపిక కమిటీ అధ్వర్యంలో డ్రా తీసి ఎంపిక చేయబడును. కావున ఈ అవకాశమును విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగము చేసుకోగలరని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి జి. విజయలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆహ్వానం
పుస్తక పరిచయ సభ
కొమ్మవరపు విల్సన్‌రావు కవితా సంపుటి
నాగలి కూడా ఆయుధమే
నాగలి కూడా ఆయుధమే..!
తేది : 25 ఫిబ్రవరి 2024 ఆదివారం
ఉ॥ 9-30 గం॥ నుండి మ॥ 12.00 గం॥ల వరకు
వేదిక : మీటింగ్ హాల్, యు.టి.ఎఫ్. కార్యాలయం, శ్రీకాకుళం
ముఖ్య అతిథి : అట్టాడ అప్పల్నాయుడు, కథా రచయిత
విశిష్ట అతిథి : కలిమిశ్రీ, 'నవ మల్లెతీగ' మాసపత్రిక సంపాదకులు, విజయవాడ
పుస్తక పరిచయ ప్రసంగాలు :
డా॥ కె.జి. వేణు, కవి, రచయిత, నాటక కర్త, విశాఖపట్నం
డా॥ కె. ఉదయ్‌కిరణ్, అసిస్టెంట్ ప్రొఫెసర్, డా॥ బి.ఆర్.అంబేద్కర్ యూనివర్శిటి, ఎచ్చెర్ల
ఆత్మీయ వాక్యాలు :
పాయల మురళీకృష్ణ
బాల సుధాకర మౌళి
కంచరాన భుజంగరావు
బాడాన శ

అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద రూ. 19,000 కోట్ల వ్యయంతో 553 రైల్వే స్టేషన్‌ల పునరాభివృద్ధికి శంకుస్థాపన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఫిబ్రవరి 26న మధ్యాహ్నం 12:30 గంటలకు వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా రూ.41 వేలకు పైగా విలువైన 2000 రైల్వే అవస్థాపన ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొనున్నారు. రైల్వే స్టేషన్లలో ప్రపంచ స్థాయి సౌకర్యాలు కల్పించడం అత్యంత ప్రాముఖ్యత అని ప్రధాని తరచుగా నొక్కి చెప్పారు. ఈ ప్రయత్నంలో ఒక ప్రధాన అడుగులో అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద 553 రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధికి ప్రధాన మంత్రి శంకుస్థాపన చేయనున్నారు. 27 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో విస్తరించి ఉన్న ఈ స్టేషన్లను రూ.19,000 కోట్లు ఖర్చుతో అభివృద్ధి చేస్తున్నారు. ఈ స్టేషన్లు నగరం రెండు వైపులా ఏకీకృతం చేస్తూ 'సిటీ సెంటర్స్'గా పనిచేస్తాయి. రూఫ్ ప్లాజా, అందమైన ల్యాండ్‌స్కేపింగ్, ఇంటర్ మోడల్ కనెక్టివిటీ, మెరుగైన ఆధునిక ముఖభాగం, పిల్లల ఆట స్థలం, కియోస్క్‌లు, ఫుడ్ కోర్ట్‌లు మొదలైన ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలను కలిగి ఉంటాయి. అవి పర్యావరణ అనుకూలమైనవి మరియు దివ్యాంగులకు అనుకూలమైనవిగా పునరాభివృద్ధి చేయబడతాయి. ఈ స్టేషన్ భవనాల రూపకల్పన స్థానిక సంస్కృతి, వారసత్వం, వాస్తుశిల్పం నుండి ప్రేరణ పొందింది. ఇంకా, ప్రధాన మంత్రి ఉత్తరప్రదేశ్‌లోని గోమతి నగర్ స్టేషన్‌ను ప్రారంభిస్తారు. ఇది మొత్తం రూ. 385 కోట్లతో పునర్నిర్మించారు. భవిష్యత్తులో పెరిగే ప్రయాణీకుల రద్దీని తీర్చడానికి, ఈ స్టేషన్‌లో రాక మరియు బయలుదేరే సౌకర్యాలు వేరు చేయబడ్డాయి. ఇది నగరం యొక్క రెండు వైపులా కలుపుతుంది. ఈ కేంద్రీయ ఎయిర్ కండిషన్డ్ స్టేషన్‌లో ఎయిర్‌కోర్స్, రద్దీ లేని సర్క్యులేషన్, ఫుడ్ కోర్ట్‌లు, ఎగువ, దిగువ బేస్‌మెంట్‌లో విస్తారమైన పార్కింగ్ స్థలం వంటి ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలు ఉన్నాయి.

ప్రధాన మంత్రి 1500 రోడ్ ఓవర్ బ్రిడ్జిలు, అండర్‌పాస్‌లకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం మరియు జాతికి అంకితం చేస్తారు. 24 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో విస్తరించి ఉన్న ఈ రోడ్ ఓవర్ బ్రిడ్జిలు, అండర్‌పాస్‌లు, మొత్తం వ్యయం దాదాపు రూ. 21,520 కోట్లు. ఈ ప్రాజెక్టులు రద్దీని తగ్గిస్తాయి, భద్రత మరియు కనెక్టివిటీని మెరుగుపరుస్తాయి, రైలు ప్రయాణ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తాయి.

గాయత్రీ పరివార్ ఏర్పాటు చేసిన అశ్వమేధయాగం ఒక గొప్ప సామాజిక ప్రచారంగా రూపుదిద్దుకుంది

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:గాయత్రీ పరివార్ నిర్వహించిన అశ్వమేధ యాగం సందర్భంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ , వీడియో సందేశమిచ్చారు.రానున్న ఎన్నికలను ద్రుష్టిలో పెట్టుకుని చూసినపుడు, దీనిని తప్పుగా అన్వయించే అవకాశం లేకపోలేదన్న ఆలోచనతో, ఈ అశ్వమేధయాగం కార్యక్రమాలతో మమేకం కావచ్చునా లేదా అన్న సందేహం తనకు వచ్చిందని ప్రధానమంత్రి అన్నారు. అయితే," ఆచార్య శ్రీ రామశర్మాఆలోచనలను ముందుకు తీసుకువెళ్లడానికి దీనిని నిర్వహిస్తున్నట్టు తెలిసింది, దీనిలో ఒక కొత్త అర్థాన్ని దర్శించినపుడు నా అనుమానాలన్నీ వటావంచలయ్యాయి'' అని ప్రధానమంత్రి తెలిపారు.

గాయత్రి పరివార్ నిర్వహించిన అశ్వమేధ యాగం ఒక గొప్ప సామాజిక ప్రచార కార్యక్రమం. దేశంలొని లక్షలాది మంది యువతను మాదక ద్రవ్యాల వాడక అలవాటునుంచి దూరం చేసి వారని జాతి నిర్మాణ కార్యక్రమాల వైపు మళ్లించడం దీని ఉద్దేశమని ప్రధానమంత్రి అన్నారు." యువత మన దేశ భవిష్యత్తు అని" ప్రధాన మంత్రి నొక్కి చెప్పారు. భారతదేశ గమ్యాన్ని తీర్చిదిద్దడంలో

దాని అభివృద్ధికి తోడ్పడటంలో యువత కీలక పాత్రను ప్రధానమంత్రి ప్రత్యేకంగా ప్రస్తవించారు. ఈ గొప్ప కార్యక్రమాన్ని చేపట్టినందుకు గాయత్రీ పరివార్‌కు ప్రధానమంత్రి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆచార్య శ్రీ రామ్ శర్మ , మాతా భగవతి బోధనల ద్వారా యువతకు ప్రేరణ కల్పించడానికి జరుగుతున్న ప్రయత్నాలను ప్రధాన మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి, గాయత్రీ పరివార్‌లోని ఎంతో మంది సభ్యులతో తనకున్న వ్యక్తిగత సంబంధాన్ని గుర్తు చేసుకున్నారు. మాదకద్రవ్యాల వ్యసనంలో యువత చిక్కుకోకుండా వారిని రక్షించుకోవడం అవసరమని, ఇప్పటికే ఈ ఉచ్చులో చిక్కుకున్నవారిని దానినుంచి బయటకు తెచ్చి వారికి అండగా నిలవడం అవసరమని ప్రధానమంత్రి ప్రముఖంగా ప్రస్తావించారు."మాదక ద్రవ్యాల వ్యసనం వ్యక్తులకు, సమాజానికి ఎంతో నష్టం కలిగిస్తుంద"ని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. మాదకద్రవ్య రహిత భారతదేశాన్ని తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రధానమంత్రి ప్రస్తావించారు. ముదు నాలుగేళ్ల క్రితం తీసుకున్న చర్యలను ప్రధానమంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో 11 కోట్ల మంది పాల్గొన్నట్టు తెలిపారు. మాదకద్రవ్య రహిత భారతదేశాన్ని తీర్చిదిద్దేందుకు బైక్ ర్యాలీలు, ప్రతిజ్ఞలు, వీధినాటకాల నువివిధ సామాజిక, ఆధ్యాత్మిక సంస్థల సహకారంతో నిర్వహించినట్టు తెలిపారు. మాదకద్రవ్యాల నిరోధానికి తీసుకుంటున్న చర్యలను, దాని ప్రాధాన్యతను ప్రధానమంత్రి తమ మన్ కీ బాత్ ప్రసంగంలో ప్రస్తావిస్తూ వచ్చారు కూడా.

"మనం మన యువతను విశాల జాతీయ అంతర్జాతీయ కార్యకలాపాలతో అనుసంధానం చేసినపుడు వారు చిన్నచిన్న తప్పులకు దూరంగా ఉండడానికి అవకాశం ఉంటుంది" అని ప్రధానమంత్రి అన్నారు. వికసిత్, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనలో యువత కీలక పాత్ర కలిగి ఉందని ప్రధానమంత్రి అన్నారు." భారత్ అధ్యక్షతన జి-20 శిఖరాగ్ర సమ్మేళనం ఇతివృత్తం " ఒక భూమి, ఒక కుటుంబం, ఒకే భవిష్యత్తు" అని , ఇది మన ఉమ్మడి మానవ విలువలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తుందని అన్నారు. ఒక సూర్యుడు, ఒక ప్రపంచం, ఒక గ్రిడ్,, ఒక ప్రపంచం,ఒకే ఆరోగ్యం వంటి అంతర్జాతీయ చర్యలను ప్రధానమంత్రి ప్రస్తావించారు. ఇలాంటి జాతీయ, అంతర్జాతీయ ప్రచారాలలో యువతను మనం ఎంత ఎక్కువమందిని చేర్చగలిగితే, అంతగా వారు చెడుమార్గానికి దూరం కావడానికి వీలు ఉంటుందని ప్రధానమంత్రి అన్నారు.

శాస్త్ర విజ్ఞానం, క్రీడలపై ప్రభుత్వం ద్రుష్టిపెడుతున్న విషయాన్ని ప్రధానమంత్రి ప్రస్తావిస్తూ, చంద్రయాన్ విజయం సాంకేతిక విజ్ఞాన రంగంలో యువత మరింత ఆసక్తి పెంచుకోవడానికి పనికివచ్చిందని తెలిపారు. ఇలాంటి చర్యల పరివర్తనాత్మక ప్రభావం గురించి కూడా ఆయన ప్రస్తావించారు.ఇలాంటి చర్యలు యువత శక్తిని సక్రమ మార్గంలో పెట్టడానికి పనికివస్తాయన్నారు. ఫిట్ ఇండియా ఉద్యమం, ఖేలో ఇండియా ఉద్యమం వంటివి యువతకు ప్రేరణనిస్తాయని చెప్పారు. ఈ ప్రేరణతో, యువత మాదకద్రవ్యాల వ్యసనంవైపు మళ్లే ప్రమాదం ఉండదన్నారు.

కొత్త సంస్థ మేరా యువ భారత్ (మైభారత్) గురించి ప్రస్తావిస్తూ ప్రధానమంత్రి, ఈ పోర్టల్ లో ఇప్పటికే 1.5 కోట్ల మంది తమ పేర్లను నమోదు చేసుకున్నట్టు తెలిపారు. ఇది యువ శక్తిని దేశ నిర్మాణానికి సక్రమ మార్గంలో ఉపయోగించేందుకు ఉపయోగపడుతుందన్నారు.

మాదక ద్రవ్యాల వ్యసనం ప్రభావం ఎంత దారుణంగా ఉంటుందో ప్రధానమంత్రి వివరించారు. మాదకద్రవ్యాల వ్యసనం బారిన పడకుండా యువతను రక్షించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది, క్షేత్రస్థాయిలో మాదక ద్రవ్యాల వ్యసనాన్ని నిర్మూలించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్టు ప్రధానమంత్రి చెప్పారు. మాదక ద్రవ్యాల సమస్యను సమర్ధంగా ఎదుర్కొనేందుకు కుటుంబ మద్దతు అవసరమని ప్రధానమంత్రి తెలిపారు. " మాదక ద్రవ్య వ్యసన రహిత భారతదేశాన్ని నిర్మించేందుకు, కుటుంబ వ్యవస్థ బలమైన సంస్థగా ఉండాలి'' అని ప్రధానమంత్రి అన్నారు.

"రామ మందిర ప్రాణ ప్రతిష్ఠ సమారోహ్ సందర్భంగా నేను మాట్లాడుతూ, భారతదేశం మరో వెయ్యి సంవత్సరాలకు నూతన ప్రస్థానాన్ని ప్రారంభించిందని చెప్పాను." అని అన్నారు. భారతదేశ అద్భుత భవిష్యత్ కు సంబంధించి ప్రధానమంత్రి తమ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. భారతదేశం విశ్వగురువుగా నిలిచేందుకు తన ప్రయాణాన్ని ప్రారంభించిదని, వ్యక్తిగత అభివ్రుద్ధి తద్వారా దేశాభివ్రుద్ధి ద్వారా అంతర్జాతీయ నాయకత్వం దిశగా ముందుకు సాగుతున్నదని ప్రధానమంత్రి అన్నారు.

కుప్పంలో అభివృద్ధి వైసీపీతోనే ..సీఎం జగన్

అమరావతి, ఫిబ్రవరి 26: చంద్రబాబు 35 ఏళ్లు కుప్పం ఎమ్మెల్యేగా, 14 ఏళ్లు సీఎంగా, మూడు విడతలుగా ముఖ్యమంత్రిగా పని చేశాడు. ఎవరికైనా మంచి చేశాడా? ఇలాంటి వ్యక్తి కుప్పం ఎమ్మెల్యేగా అర్హుడా? అని ఏపీ సీఎం జగన్ ప్రజలను ప్రశ్నించారు.

సోమవారం కృష్ణా జలాల విడుదల కార్యక్రమంలో ప్రసంగించారు. కుప్పం, పలమనేరు నియోజకవర్గాల్లో 4.20 లక్షల మందికి తాగునీరు, 6.300 ఎకరాలకు సాగునీరు అందించే అనంత వెంకటరెడ్డి సుజల స్రవంతి పథకంలో రూ.560.29 కోట్ల వయ్యంతో చేపట్టిన కుప్పం బ్రాంచ్ కెనాల్లో కృష్ణాజలాల విడుదల కార్యక్రమం నిర్వహించారు.

చిత్తూరు జిల్లా రామకుప్పం మండలం రాజుపేటలో కృష్ణాజలాలను విడుదల చేశారు. శాంతిపురం మండలం గుండుశెట్టిపల్లెలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో కుప్పం ఎమ్మెల్యే, టీడీపీ అధినేత చంద్రబాబు పాలనను సీఎం జగన్ తూర్పారబట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుప్పం ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని, మీ బిడ్డ జగన్ 57 నెలల్లో అందించిన పాలనను, చంద్రబాబు పాలనను బేరీజు వేసుకోవాలని కోరారు.

కుప్పంకు కృష్ణా జలాలను తీసుకొచ్చాం..

కుప్పం ప్రజలకు జీవనాడికృష్ణా నది జలాలను విడుదల చేయటం చాలా ఆనందంగా ఉందని జగన్ అన్నారు. అదేవిధంగా కుప్పం అభివృద్ధికి తన ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనుల గురించి వివరించారు.

ఇందులో కుప్పం మునిసిపాలిటీ హోదా, కుప్పం రెవెన్యూ డివిజన్, కుప్పం లో పోలీస్ సబ్ డివిజన్ ఏర్పాటు తన ప్రభుత్వ హయాంలోనే జరిగిందని వివరించారు. రూ.66 కోట్లతో కుప్పం మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని 4 మండలాల అభివృద్ధికి మరో రూ. 100 కోట్లు మంజూరు చేసి పనులు నిర్వహిస్తున్నారని అన్నారు. కుప్పం జలప్రదాయిని పాలారు ప్రాజెక్టు లో భాగంగా 0.6 టీఎంసీ సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మాణానికి రూ.215 కోట్ల పరిపాలనా అనుమతులు మంజూరు చేయడం జరిగిందన్నారు.

అక్క చెల్లెమ్మల ఖాతాల్లో నేరుగా నిధులు..

కుప్పం పట్టణంలో ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్, కుప్పం నియోజకవర్గంలో మరో 2 విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు. ఈ 57 నెలల్లో కుప్పం నియోజకవర్గంలోని అందించిన లబ్ధి డీబీటీ రూ.1,400 కోట్లు కుప్పం లోని అక్క చెల్లమ్మ ల ఖాతాలో జమ చేశామని సీఎం జగన్ తెలిపారు. డీబీటీ, నాన్ డీబీటీ -రూ.1,889 కోట్లు కుప్పం ప్రజల ఖాతాలో జమ చేశామన్నారు.

తన పాలనలో లంచాలు లేవు, నిర్లక్ష్యం లేదు, నేరు ఇంటికే సంక్షేమ ఫలాలు అందాయని, మహిళ సాధికారిత కోసం చంద్రబాబు ఇచ్చింది సున్నా అన్నారు. కుప్పం నియోజకవర్గానికి ఆయన చేసిన మంచి పని ఒక్కటి లేదన్నారు.

బీసీల ఖాతాలను కబ్జా చేసిన చంద్రబాబు..

కుప్పం నియోజకవర్గంలో బీసీలు అత్యధికంగా ఉంటే.. బీసీల ఇలాఖాను చంద్రబాబు కబ్జా చేశారని , చంద్రగిరి నుంచి జనం తరిమేస్తే కుప్పంలో తన ధన బలంతో బీసీల స్థానాన్ని ఆక్రమించాడని సీఎం జగన్ ఆరోపించారు. ఒక దత్తపుత్రుడితో కలిసి నాలుగు పార్టీలతో పొత్తు పెట్టుకున్నాడని, మంచి చేస్తే పొత్తుతో పనేంటీ? వంగవీటి రాధాను చంపింది మీరు కాదా? అని ప్రశ్నించారు. ఇక్కడ భరత్ బీసీ నాయకుడు, అతడిని గెలిపిస్తే మంత్రిని చేస్తాం అని జగన్ సభాముఖంగా హామీ ఇచ్చారు. ఎక్కడ నుంచో వచ్చి కుప్పంలో తిష్ట వేశాడని, ఒక్క ఇల్లు కట్టుకోలేదని, ఆయనకు కావాల్సింది ఎమ్మెల్యే పదవి మాత్రమేనని, కుప్పం ప్రజల సుఖశాంతులు కాదని సీఎం జగన్ విమర్శించారు.

2014 నుంచి ఒక్కటి ఇంటి పట్టా ఇచ్చారా..

కుప్పంలో 2014 నుంచి ఒక్క ఇంటి పట్టా కూడా ఇవ్వలేదని, ఇప్పటికి తన ప్రభుత్వం 15,721 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిందని, ఈ నెలలో మరో 15,000 మందికి ఇళ్ల పట్టాలు ఇస్తామన్నారు. అంటే 30 వేల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చామన్నారు. ఇప్పటికి 7,898 ఇళ్ల నిర్మాణం చేపట్టామని, ఇందులో 4,871 ఇళ్ల నిర్మాణం పూర్తయిందని సీఎం జగన్ వివరించారు. కార్యక్రమం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి, ఉప ముఖ్య మంత్రి నారాయణ స్వామి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు పాల్గొన్నారు.

రష్యా దాడి వల్ల తమ దేశానికి చెందిన 31 వేల మంది సైనికులు మృతి

-ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్‌స్కీ వెల్లడి

కీవ్ ఫిబ్రవరి 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: రష్యా దాడి వల్ల తమ దేశానికి చెందిన 31 వేల మంది సైనికులు చనిపోయినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్‌స్కీ తెలిపారు. అయితే రెండేళ్లుగా సాగుతున్న యుద్ధంలో ఎంత మంది సైనికులు గాయపడ్డారన్న విషయాన్ని వెల్లడించబోనని జెలెన్‌స్కీ చెప్పారు. ఎందుకంటే ఆ అంశం రష్యా సైన్యానికి ఊతం ఇచ్చినట్లుగా ఉంటుందని ఆయన అన్నారు. ఇప్పటి వరకు ఉక్రెయిన్ అధికారికంగా మృతుల సంఖ్యను వెల్లడించిన సందర్భాలు తక్కువే. కానీ కొందరి అంచనాల ప్రకారం ఆ సంఖ్య భారీగానే ఉంటుందని భావిస్తున్నారు.ఆదివారం జెలెన్‌స్కీ మృతుల వివరాలను వెల్లడించారు. మృతుల సంఖ్యపై రష్యా తప్పుడు సమాచారం ఇస్తోందని, అందుకే మృతి చెందిన ఉక్రెయిన్ సైనికుల సంఖ్యను ప్రకటించినట్లు జెలెన్‌స్కీ చెప్పారు. తాజా యుద్ధంలో ఇప్పటి వరకు 31000 మంది ఉక్రెయిన్ సైనికులు చనిపోయారని, మూడు లక్షలో లేక లక్షన్నరో కాదు అని ఆయన అన్నారు. పుతిన్ బృందం చెబుతున్నది నిజం కాదు అని, కానీ తమకు జరిగిన నష్టం తీవ్రమైందే అని ఆయన అన్నారు.యుద్ధంలో సాధారణ పౌరులు చనిపోయిన సంఖ్యను ఆయన వెల్లడించలేదు. కానీ రష్యా ఆక్రమిత ఉక్రెయిన్ భూభాగంలో వేల సంఖ్యలో పౌరులు మృతిచెందినట్లు భావిస్తున్నామని అన్నారు. హత్యకు గురైనవారు, వేధింపులకు గురైనవారు, డిపోర్టేషన్‌కు గురైనవారి సంఖ్య తెలియదన్నారు.రష్యా దాడిలో సుమారు 70 వేల మంది ఉక్రెయిన్ సైనికులు మృతిచెందినట్లు గత ఆగస్టులో అమెరికా తెలిపింది. సుమారు లక్షా 20 వేల మంది గాయపడి ఉంటారని పేర్కొన్నది. అయితే ఈ యుద్ధంలో రష్యాకు చెందిన 1,80,000 మంది సైనికులు మృతిచెందారని జెలెన్‌స్కీ తెలిపారు. వేల సంఖ్యలో రష్యన్లు గాయపడినట్లు ఆయన చెప్పారు.రష్యా సైన్యంలో ఉన్న 45 వేల మంది మృతిచెంది ఉంటారని, వారికి సంబంధించిన వివరాలను ఓ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు ఓ మీడియా ద్వారా తెలుస్తోంది. రష్యా సైనికుల మృతిపై బ్రిటన్ రక్షణశాఖ కూడా ఓ ప్రకటన చేసింది. సుమారు మూడున్నర లక్షల మంది రష్యా సైనికులు ప్రాణాలు కోల్పోయి ఉంటారని బ్రిటన్ వెల్లడించింది.

విద్యార్థులకు గుడ్‌న్యూస్ - బరువు తగ్గనున్న పుస్తకాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 26:తెలంగాణ రాష్ట్రంలోని పాఠశాల విద్యార్థుల పాఠ్యపుస్తకాల బరువు గణనీయంగా తగ్గనుంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాఠ్య పుస్తకాల తయారీలో 90 GSM (గ్రామ్ పర్ స్క్వేర్ మీటర్) పేపర్‌కు బదులు 70 ఊఓ పేపర్ వాడేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. దీంతో పుస్తకాలు తేలికగా, సన్నగా మారుతాయి. కవర్ పేజీ ప్రస్తుతం 250 GSM ఉండగా, తాజాగా 200 GSMకు తగ్గించారు. దీంతో ఒకటో తరగతి బుక్స్ బరువు 1.991 కిలోల నుంచి 1.40 కిలోలకు తగ్గనుంది. అలాగే టెక్స్ట్ బుక్స్ పుస్తకాల బరువు 5.37 కిలోల నుంచి 4.193 కిలోలకు తగ్గనుంది. ఈ లెక్కన ఒక్కో తరగతి పుస్తకాల బరువు 25 నుంచి 30 శాతం మేర తగ్గుతుంది.

వచ్చే విద్యా సంవత్సరంలో 1.90 కోట్ల ఉచిత పుస్తకాలను ముద్రించనున్నారు. ఇందుకు విద్యాశాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధంచేశారు. పుస్తకాల ముద్రణకు రూ.150 కోట్ల బడ్జెట్ అవసరమవుతుందని అధికారులు తేల్చారు. 2024 - 25 విద్యాసంవత్సరం నుంచి పదో తరగతిలో ఇంగ్లిష్ మీడియాన్ని ప్రవేశపెట్టనున్నారు. దీంతో 1 నుంచి 10 తరగతుల్లోని విద్యార్థులందరికీ ద్విభాషా పుస్తకాలు (తెలుగు, ఇంగ్లిష్) అందజేస్తారు. పుస్తకం సైజు పెరగడంతో పుస్తకాలను పార్ట్ -1, పార్ట్ -2గా విభజించారు. ఏప్రిల్ 30లోపు పార్ట్ -1 ముద్రిత పుస్తకాలను జిల్లా పాయింట్లకు చేర్చాలని అధికారులు టార్గెట్ పెట్టుకొన్నారు. జూలైలో పార్ట్ -2 పుస్తకాలను అందిస్తారు. స్మార్ట్‌ఫోన్లలో క్యూఆర్ కోడ్ ద్వారా స్కాన్‌చేసి అన్ని తరగతుల్లో పుస్తకాల పాఠాలను విద్యార్థులు చదువుకోవచ్చు.

విజయవాడలో మాడుగుల నాగఫణి శర్మ మహా శతావధానం



అమరావతి, ఫిబ్రవరి 26: బృహత్ ద్విసహస్రావధాని డా.మాడుగుల నాగఫణి శర్మ ప్రారంభించిన శ్రీ దుర్గా సౌందర్యలహరి మహాశతావధానం ఇంద్రకీలాద్రి దుర్గా మల్లేశ్వరునికి మహా నైవేద్యంగా భాసిల్లిందని అతిథులు రాష్ట్ర ప్రణాళికా సంఘం అధ్యక్షుడు నగర శాసనసభ్యుడు మల్లాది విష్ణువర్ధన్, వెల్లంపల్లి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీ రావు, ఐఏఎస్, మా శర్మ, ఆలయ చైర్మన్ కర్ణాటి రాంబాబు, కార్యనిర్వహణాధికారి కె ఎస్ రామరావు, తదితరులు ప్రశంసించారు.

నగరంలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో సోమవారం నాగఫణి శర్మ అవధాన స్వర్ణోత్సవం సందర్భంగా మహాశతావధానాన్ని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి జ్యోతి ప్రజ్వలనతో వైభవంగా ప్రారంభించారు. అంతకు ముందు అవధానికి అతిథులు, అధికారులు స్వాగతం పలుకగా, వారితో కలిసి తెలుగుతల్లి విగ్రహానికి పూలమాలలు సమర్పించారు.

అనంతరం మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ అవదాన సభను ప్రారంభించగా, నాగఫణి శర్మ అమ్మవారిని, ఈశ్వరుని స్తుతించారు. ఈ కార్యక్రమానికి సంధాన కర్తగా అచ్చతెలుగు అవధాని పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ వ్యవహరించగా, సినీ కవి జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 30మంది పృచ్ఛకులు దత్తపదులివ్వగా అవధాని అలవోకగా అవలీలగా పూరణ చేసి ఆహూతుల ప్రశంశలందుకున్నారు. పృచ్ఛకులంతా పండితులవ్వడంతో అవధానం విశేషంగా ఆకట్టుకుందనడం అతిశయోక్తి కాదు.

ఝజ్జర్ ,పూణేలో రెండు 'ఆయుష్ ప్రాజెక్ట్‌ల'ను ప్రారంభించిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈరోజు, ఆయుష్ మంత్రిత్వ శాఖ నెలకొల్పిన రెండు సంస్థలను ప్రారంభించారు. దేశంలో సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను పటిష్టం చేయడానికి ఆయుష్ మంత్రిత్వ శాఖ ఈ రెండు సంస్థలను నెలకొల్పింది. . హర్యానాలోని రఖజ్జర్‌లో 'సెంట్రల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యోగా అండ్ నేచురోపతి' (అఖీఎజఐ), మహారాష్ట్రలోని పూణేలో నిసర్గ్ గ్రామ్' పేరుతో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నేచురోపతి (ఐఎఐ) ను ఆయుష్ మంత్రిత్వ శాఖ నెలకొల్పింది.

"రోగనిరోధక శక్తిని, వ్యాధితో ఎలా పోరాడే సామర్థ్యాన్ని పెంపొందించడానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది.దీని కోసం పౌష్టికాహారానికి పెద్దపీట వేస్తున్నాం. వ్యాధుల నివారణ అంశంలో కీలకంగా ఉండే యోగా, ఆయుర్వేదం, పరిశుభ్రత అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. సాంప్రదాయ భారతీయ వైద్య విధానాలు,ఆధునిక వైద్య విధానాలకు ప్రభుత్వం సమన ప్రాధాన్యత ఇస్తూ ప్రోత్సహిస్తోంది. ఈరోజు, మహారాష్ట్ర , హర్యానాలో యోగా , నేచురోపతికి సంబంధించిన రెండు పెద్ద ఆసుపత్రులు , పరిశోధన కేంద్రాలు ప్రారంభమయ్యాయి. సాంప్రదాయ వైద్యానికి సంబంధించిన డబ్ల్యూహెచ్ఓ కేంద్రం గుజరాత్‌లో ఏర్పాటు అవుతుంది. పేద, మధ్యతరగతి అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందేలా చూసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది" అని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ తన ప్రారంభ ఉపన్యాసంలో తెలిపారు. .పశ్చిమ బెంగాల్‌లోని కళ్యాణి నుంచి కేంద్ర ఆయుష్ఓ,డరేవులు, షిప్పింగ్,జలమార్గాల మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ వర్చువల్ విహానంలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు, పశ్చిమ బెంగాల్‌లోని కళ్యాణి లో ప్రధానమంత్రి ఎయిమ్స్‌ను ప్రారంభించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏక్‌నాథ్ షిండే ఈ కార్యక్రమంలో వర్చువల్ విధానంలో పాల్గొన్నారు. కేంద్ర ఆయుష్ మరియు మహిళా, శిశు అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్.ముంజ్‌పరా మహేంద్ర భాయ్ గుజరాత్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు.

'సెంట్రల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యోగా అండ్ నేచురోపతి, ఝజ్జర్ (హర్యానా) కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో హర్యానా ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో పాటు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. దేవర్ఖానా గ్రామంలో ఈ సంస్థ ఏర్పాటు అయ్యింది. ప్రధాని స్వయంగా నేచురోపతి కేంద్రాన్ని ప్రారంభించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. .యోగాకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చేలా ప్రధానమంత్రి కృషి చేసి విజయం సాధించారని అన్నారు. భారతీయ సంప్రదాయ వైద్య విధానాల బలం ఇప్పుడు ప్రపంచమంతటా విస్తరిస్తోందని ఆయన అన్నారు.

ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సెంట్రల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగా అండ్ నేచురోపతి, ఝజ్జర్ (హర్యానా) ఏర్పాటు అయ్యింది. యోగా , నేచురోపతి రంగంలో పరిశోధన , విద్యా సౌకర్యాలు కేంద్రంలో లభిస్తాయి. యోగా, నేచురోపతి ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయి. సంస్థలో యోగా బ్లాక్ , డైట్ బ్లాక్ కాకుండా ఓపీడీ , ట్రీట్‌మెంట్ బ్లాక్, అకడమిక్ బ్లాక్, హాస్టల్ , రెసిడెన్షియల్ బ్లాక్‌లతో కూడిన 200 పడకల ఆసుపత్రి ఉంది. 63.88 కోట్ల రూపాయల వ్యయంతో కేంద్రాన్ని అభివృద్ధి చేశారు.

నేచురోపతి లో అండర్ గ్రాడ్యుయేట్ (జఉ)/పోస్ట్ గ్రాడ్యుయేట్ (ఖఉ)/పారా మెడికల్ కోర్సులు అందించడానికి 'నిసార్గ్ గ్రామ్' ద్వారా కృషి జరుగుతుంది. 'నిసార్గ్ గ్రామ్' లో నేచురోపతి మెడికల్ కాలేజీతో పాటు మల్టీ-డిసిప్లినరీ రీసెర్చ్ అండ్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్ సెంటర్‌తో 250 పడకల ఆసుపత్రి. కళాశాల బాయ్స్, గర్ల్స్ హాస్టల్, ఆడిటోరియం, యోగా హాల్, కాటేజీలతో కూడిన రెసిడెన్షియల్, నాన్-రెసిడెన్షియల్ సౌకర్యాలు ఉన్నాయి. ప్రసిద్ధ గాంధీ మెమోరియల్ హాల్ కూడా క్యాంపస్‌లో అంతర్భాగంగా ఉంది. 25 ఎకరాల విస్తీర్ణంలో 213.55 కోట్ల రూపాయల ఖర్చుతో నిసార్గ్ గ్రామ్' నిర్మాణం జరిగింది.

పూణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నేచురోపతి (ఐఎఐ), ఝజ్జర్‌లోని దేవర్‌ఖానా విలేజ్‌లోని సెంట్రల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యోగా అండ్ నేచురోపతి (అఖీఎజఐ) ప్రారంభం కావడంతో సాం

రాడిసన్ లో డ్రగ్స్ పార్టీ - 10 మంది ప్రముఖులపై కేసు నమోదు .

హైదరాబాద్, ఫిబ్రవరి 26: రాడిసన్ బ్లూ హోటల్ డ్రగ్స్ కేసులో పురోగతి చోటు చేసుకుంది. డ్రగ్స్ పార్టీలో పాలు పంచుకున్న పది మంది వీఐపీలపై కేసు నమోదు చేశారు పోలీసులు .. ఇద్దరు అమ్మాయిలతో పాటు మొత్తం 9 మందిపై కేసులు నమోదు అయినట్లు సమాచారం . వ్యాపారవేత్తలు గజ్జల వివేకానంద్, అబ్బాస్, కేదార్, సందీప్‌లు.. సెల్రబిటీ శ్వేతతో పాటు లిశి, నీల్‌పైనా కేసు నమోదు చేశారు. అలాగే.. డ్రగ్స్ సేవించిన నిర్భయతో పాటు రఘు చరణ్‌పైనా పోలీసులు కేసు నమోదు చేశారు. అబ్బాస్ దగ్గర వివేకానంద డ్రగ్స్ కొనుగోలు చేసి తన స్నేహితులతో పార్టీ చేసుకున్నట్లు తేలింది. వీళ్లంతా కొకైన్ పేపర్‌లో చుట్టి డ్రగ్స్ తీసుకున్నట్లు గుర్తించినట్లు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.. అంతేకాదు.. ఈ డ్రగ్స్ పార్టీలో మరికొంత మంది ఉన్నట్లు గుర్తించినట్లు పోలీసులు చెబుతున్నారు.

సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఈ కేసు గురించి మాట్లాడుతూ,.. "రాడిసన్ బ్లూ హోటల్ పై స్పెషల్ ఆపరేషన్ టీం పోలీసులతో దాడి చేశాం. అక్కడ డ్రగ్స్ పార్టీ జరుగుతున్నట్లు సమాచారం రావడం తో సెర్చ్ చేశాం. అప్పటికే హోటల్ నుండి నిందితులు పరారయ్యారు . అప్పటికే అందించిన సమాచారంతో.. వివేకానంద ఇంటికి వెళ్ళాం. వివేకానంద మంజీర గ్రూప్ కి డైరెక్టర్ గా ఉన్నాడు. ఇంటికి వెళ్లిన సమయం లో పోలీసులకు విచారణకు సహకరించకుండా కొంత ఇబ్బంది పెట్టారు.వివేకానందను అదుపులోకి తీసుకొని డ్రగ్స్ టెస్ట్ చేశాం. వివేకా నంద తో పాటు నిర్భయ్ , కేదార్‌లకు పాజిటివ్ వచ్చింది. వివేక్ కు యూరిన్ టెస్ట్ చేయించాము, కొకైన్ తీసుకున్నట్లు రిపోర్ట్ వచ్చింది. మొత్తం ఈ పార్టీ లో 10 మంది ఉన్నట్లు గుర్తించాం. రాడిసన్ హోటల్ లో గతంలో పార్టీలు జరిగాయి. సయ్యద్ అబ్బాస్ అనే వ్యక్తి డ్రగ్స్ సప్లై చేస్తున్నట్లు గుర్తించాం. వివేకానంద, నిర్భయ్ , కేదార్ పై 121ఎ 27, యాక్ట్ కింద కేసులు నమోదు చేశాం. డ్రగ్స్ ద్వారా సంపాదించిన ఆస్తులు ను కూడా మేము అటాచ్ చేస్తున్నాం అని సీపీ వెల్లడించారు.

ప్రియాంక గాంధీ తెలంగాణ పర్యటన రద్దు

హైదరాబాద్ ఫిబ్రవరి 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ తెలంగాణ పర్యటన రద్దు అయింది. ఈ నెల 27న చేవెళ్ల నియోజకవర్గంలో ప్రియాంక గాంధీ పర్యటన ఉండే. పర్యటనలో భాగంగా ప్రియాంక సమక్షంలో తెలంగాణ ప్రభుత్వం రెండు పథకాలను ప్రారంభించాలని నిర్ణయించింది. కానీ ఆమె పర్యటన రద్దు కావడంతో వర్చువల్ విధానంలో ఈ రెండు పథకాలను ప్రారంభించనున్నారు.రూ. 500లకు గ్యాస్ సిలిండ్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ స్కీమ్‌ను ప్రియాంక గాంధీ చేతుల మీదుగా ప్రారంభించాలని తెలంగాణ ప్రభు త్వం నిర్ణయించింది. ఈ క్రమంలో ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకుంది. కానీ అనివార్య కారణాల వల్ల ప్రియాంక పర్యటన రద్దు అయింది.

సైకిలెక్కిన ఎమ్మెల్యే పార్థసారథి..

విజయవాడ, ఫిబ్రవరి 26: వైకాపాకు రాజీనామా చేసిన ఎమ్మెల్యే పార్థసారథి సోమవారం తెదేపాలో చేరారు. విజయవాడలో ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొదటి జాబితాలో తనకు టిక్కెట్ ఇవ్వడం ఆనందంగా ఉందని పార్థసారథి అన్నారు. పార్టీ నిర్ణయం ప్రకారం నూజివీడు వెళ్తున్నానని తెలిపారు. మరోవైపు.. కోటి 30 లక్షల మందితో సర్వే చేసి టిక్కెట్లు ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. నాన్ లోకల్ అయినా నూజివీడులో ప్రజల పూర్తి మద్దతు ఉందని తెలిపారు.

మరోవైపు.. టీడీపీలో చేరిన తర్వాత పార్థసారథి వైసీపీ ప్రభుత్వంపై ఘాటు విమర్శలు చేశారు. వైసీపీలో బీసీలకు దళితులకు న్యాయం జరగడం లేదని.. పదవులు ఇచ్చినా ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆరోపించారు. వైఎస్ జగన్ ప్రభుత్వ విధానాలతో ఏపీకి భవిష్యత్ ఉండదన్నారు. అందువల్లే తాను వైసీపీకి రాజీనామా చేశానని వెల్లడించారు. చంద్రబాబు విజన్ భావితరాలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని పార్థసారథి పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. ఇప్పటికే నూజివీడు ఎమ్మెల్యే టిక్కెట్?ను కొలుసు పార్థసారథికి టీడీపీ అధిష్టానం ప్రకటించింది. కాగా.. పార్థి తనపై ఉంచిన నమ్మకం మేరకు ఈ నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగురవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్థసారథితోపాటు వైకాపా నేతలు బొప్పన భవకుమార్, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ చంద్రశేఖర్ తదితరులు తెదేపాలో చేరారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కేశినేని శివనాథ్(చిన్ని), శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు, కొల్లు రవీంద్ర, కొనకళ్ల నారాయణ, వర్ల కుమార్ రాజా, బోడె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. తెదేపా-జనసేన కూటమి ప్రకటించిన అభ్యర్థుల జాబితాలో పార్థసారథికి చోటు దక్కింది. ఏలూరు జిల్లా నూజివీడు నుంచి ఆయన పోటీ చేయనున్నారు.

చలనచిత్రాలకు ధృవీకరణ పత్రాలు జారీ చేసేందుకు చండీగఢ్‌లో ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:'సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్' (సీబీఎఫ్‌సీ) ప్రాంతీయ కార్యాలయాన్ని చండీగఢ్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర సమాచార డ ప్రసార శాఖ మంత్రి శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్ ప్రకటించారు. దీనివల్ల, ఆ ప్రాంతంలోని సినీ నిర్మాతల పని సులభంగా మారుతుందన్నారు.

చండీగఢ్‌లో, 'చిత్ర భారతి ఫిల్మ్ ఫెస్టివల్' ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి, ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు విషయాన్ని ప్రకటించారు. ఇకపై, ఆ ప్రాంతంలోని చిత్ర నిర్మాతలు తమ సినిమాలకు సీబీఎఫ్‌సీ ధృవపత్రం కోసం దిల్లీ లేదా ముంబైకి వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. దీనివల్ల పంజాబీ చిత్ర పరిశ్రమను మరింత బలోపేతం అవుతుందని చెప్పారు.

"ఈ రోజు, భారతదేశం కథల కేంద్రంగా మారుతోంది. అంతర్జాతీయ సినిమాల చిత్రీకరణ డ పోస్ట్-ప్రొడక్షన్ రెండింటి కోసం భారత్‌ను ఎంచుకుంటున్నారు. భారతదేశ చిత్రాలకు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు లభిస్తున్నాయి" అని శ్రీ ఠాకూర్ చెప్పారు.

ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా నిర్మిస్తున్న 2,500 సినిమాల్లో సగానికి పైగా భారతదేశ గడ్డపైనే రూపొందుతున్నాయన్న కేంద్ర మంత్రి, "వాణిజ్య చిత్రాల నుంచి డాక్యుమెంటరీల వరకు, లఘు చిత్రాల నుంచి సీరియళ్ల వరకు, స్థానిక కథలను భారతీయ సినిమా విశ్వవ్యాప్తం చేస్తోంది. అందువల్ల ఏ భాషలో సినిమా తీస్తున్నారన్నది ముఖ్యం కాదు. కథ ఆసక్తికరంగా ఉంటే చాలు, దానిని తెరకెక్కించే ఔత్సాహికులు ఉంటారు" అన్నారు.

''పంజాబ్ ప్రాంతంలో రూపొందిన చిత్రాలు గొప్పగా ఉంటాయని నా నమ్మకం. అందువల్ల, సినిమా ప్రక్రియ వేగంగా పూర్తయ్యేలా చండీగఢ్‌లో సీబీఎఫ్‌సీ ప్రాంతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది" అని శ్రీ ఠాకూర్ వివరించారు.

దివ్యాంగ సినిమా అభిమానుల కోసం సినిమా హాళ్లను మరింత అనుకూలంగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి కూడా మంత్రి వివరించారు. "వినికిడి, దృష్టి లోపం ఉన్నవాళ్లు అందరిలాగే సినిమాను ఆస్వాదించే అవకాశం కల్పించేలా కేంద్ర ప్రభుత్వం కొత్త మార్గదర్శకాన్ని రూపొందించే పనిలో ఉంది. సంబంధిత వాటాదార్ల నుంచి సలహాలు, అభిప్రాయాలను కూడా ఆహ్వానించింది. ఈ దేశంలోని పౌరులందరికీ సమాన అవకాశాలు కల్పించాలనేది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృక్పథం. ప్రత్యేక అవసరాలు గల వ్యక్తులను వికలాంగులు అని కాకుండా దివ్యాంగులు అని పిలిచిన మొదటి వ్యక్తి ఆయనే" అని చెప్పారు.

పైరసీ ముప్పుపైనా శ్రీ ఠాకూర్ మాట్లాడారు. "సినిమా పైరసీని నిరోధించడానికి ఇటీవల సినిమాటోగ్రాఫ్ చట్టంలో చాలా మార్పులు చేశాం. ఇప్పుడు, పైరసీని అరికట్టడానికి అన్ని సీబీఎఫ్‌సీ కేంద్రాల్లో ప్రత్యేక నోడల్ అధికారులను నియమిస్తున్నాం. దేశవ్యాప్తంగా 12 మంది నోడల్ అధికారులు పైరసీకి వ్యతిరేకంగా ఫిర్యాదులు స్వీకరిస్తారు, డిజిటల్ వేదికల్లోని పైరసీ చిత్రాలను తొలగించడానికి ఆదేశాలు జారీ చేస్తారు. ఫిర్యాదు అందిన 48 గంటల్లో చర్యలు తీసుకుంటున్నారు. పైరసీ అనేది సినిమా పరిశ్రమకే కాదు యావత్ ప్రపంచానికే పెద్ద ముప్పు" అని చెప్పారు.

'చిత్ర భారతి ఫిల్మ్ ఫెస్టివల్' నిర్వాహకులను కేంద్ర మంత్రి అభినందించారు. ''యువ ప్రతిభావంతులను మద్దతు ఇవ్వడానికి, మన దేశ గొప్ప సంస్కృతి డ వారసత్వాన్ని ప్రతిబింబించే చక్కటి చిత్రాలను రూపొందించేలా వారిని ప్రోత్సహించడానికి చేస్తున్న కృషి నిజంగా ప్రశంసనీయం. సమీప భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా జరిగే ప్రముఖ చలనచిత్ర వేడుకల్లో ఈ చిత్రాలను చూడాలని నేను ఎదురుచూస్తున్నా" అని శ్రీ ఠాకూర్ ఆకాంక్షించారు

గురుకుల పాఠశాలలో సరైన వసతులు లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులు

-బిసి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్

జడ్చర్ల ఫిబ్రవరి 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);విద్యార్థులకు సరిపోను



బాత్రూములు, తరగతి గదులు,విశ్రాంతి గదులు లేకపోవడం వల్ల విద్యార్థులు అవస్థలు పడుతున్నారని బిసి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ తెలిపారు.గంగాపూర్ రహదారి లో మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలని ఆయన సోమవారం సందర్శించిన లో విద్యార్థులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ 480 మంది ఆరు మంది విద్యార్థులు ఉండవలసిన రూములో 20 మందికి పైగా ఉండటం వల్ల వాళ్ల బ్యాగులు పెట్టుకోవడానికి కూడా స్థలం సరిపోక తరగతి గదిలలో నిద్రోస్తున్నారని డైనింగ్ హాలు కూడా ఇరుకుగా ఉందని , హాస్టల్ రూముల స్లాబ్ పై పెచ్చులు ఊడిపోయి ప్రమాదకరంగా మారాయని, కిటికీలు కూడా లేవని విద్యార్థులకు ఏదైనా ప్రమాదం జరిగితే జవాబుదారీ ఎవరని ఆవేదన వ్యక్తం చేశారు .సంబంధిత అధికారులు స్థానిక శాసనసభ్యులు తక్షణమే గురుకుల పాఠశాలను సందర్శించి మౌలిక వసతులు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీసేన జిల్లా నాయకులు కుర్వగడ్డపల్లి గోపాల్, మండల ప్రధాన కార్యదర్శి గొడుగు నరసింహులు, నియోజవర్గం కార్యదర్శి రామస్వామిలు పాల్గొన్నారు.

ఎట్టకేలకు 45 ఏళ్ల తర్వాత డ్యామ్ నిర్మాణం పూర్తి

-పాకిస్థాన్‌కు నదీ జలాలు బంద్

చండీగఢ్ ఫిబ్రవరి 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఎట్టకేలకు 45 ఏళ్ల తర్వాత డ్యామ్ నిర్మాణం పూర్తయ్యింది. దీంతో పాకిస్థాన్‌కు నదీ జలాలు బంద్ అయ్యాయి. ప్రపంచ బ్యాంకు పర్యవేక్షణలో సంతకం చేసిన 1960 సింధు జలాల ఒప్పందం ప్రకారం రావి నదీ జలాలపై భారత్‌కు ప్రత్యేక హక్కులు ఉన్నాయి. దీంతో పాకిస్థాన్‌కు వెళ్లే నీటిని అడ్డుకునేందుకు రంజిత్ సాగర్ డ్యామ్, దిగువన షాపూర్ కంది బ్యారేజీ నిర్మించడానికి పంజాబ్, జమ్ముకశ్మీర్ ప్రభుత్వాలు 1979లో ఒక ఒప్పందంపై సంతకాలు చేశాయి. 1982లో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. 1998 నాటికి ఈ డ్యామ్ పూర్తవుతుందని భావించారు.కాగా, రంజిత్ సాగర్ డ్యామ్ నిర్మాణం 2001లో పూర్తయ్యింది. అయితే షాపూర్ కంది బ్యారేజీ నిర్మాణం కార్యరూపం దాల్చలేదు. 2008లో దీనిని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించారు. 2013లో నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. అయితే 2014లో పంజాబ్, జమ్ముకశ్మీర్ మధ్య వివాదాల కారణంగా ప్రాజెక్ట్ మళ్లీ నిలిచిపోయింది.మరోవైపు 2018లో కేంద్ర ప్రభుత్వం మధ్యవర్తిత్వం వల్ల ఇరు రాష్ట్రాల మధ్య ఒప్పందం కుదిరింది. అనంతరం ప్రారంభమైన డ్యామ్ నిర్మాణ పనులు ఎట్టకేలకు పూర్తయ్యాయి. దీంతో రావి నదీ జలాలు పాకిస్థాన్‌కు నిలిచిపోయాయి. ఇప్పటి వరకు పాక్‌కు వెళ్తున్న ఈ నీటిని జమ్ముకశ్మీర్‌తోపాటు పంజాబ్, రాజస్థాన్‌లోని పలు జిల్లాలకు సాగునీటి కోసం వినియోగించనున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోని నాచుగుంట ద్వీపంలో గల సైక్లోన్ షెల్టర్స్ నుండి ఐలాండ్ ఆన్ ది ఎయిర్ (ఐఓటిఏ) ఎక్స్‌పెడిషన్‌లో రాణించిన హెచ్ఏఎం ఆపరేటర్లు,

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:ప్రతి గ్రామంలో లాస్ట్ మైల్ కనెక్టివిటీని మరియు హెచ్ఏఎంని సమర్థిస్తూ కమ్యూనికేషన్ వైఫల్యాలలో సహాయం చేయడానికి హెచ్ఏఎంల సంసిద్ధతతో పాటు ఔత్సాహిక రేడియో ఆపరేటర్ల (హెచ్ఏఎంలు) ప్రత్యేక బృందం ఆంధ్రప్రదేశ్‌లోని నాచుగుంట ద్వీపంలోని తుఫాను షెల్టర్‌ల నుండి ఐలాండ్ ఆన్ ది ఎయిర్ (ఐఓటిఏ) యాత్రలో గణనీయమైన ప్రయాణాన్ని ప్రారంభించింది. ఇది దేశవ్యాప్తంగా మెరుగైన విపత్తు ప్రతిస్పందన కోసం ప్రాథమిక మరియు మాధ్యమిక పాఠశాలల్లో హెచ్ఏఎం విద్యను సమగ్రపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. చాలా కష్టతరమైన మరియు మారుమూల ప్రదేశంలో సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ ఈ ఔత్సాహికులు కమ్యూనికేషన్ రంగంలో 'మేక్ ఇన్ ఇండియా' స్ఫూర్తిని ప్రతిబింబించే ఆవిష్కరణను ప్రదర్శించారు.

విజయవాడలోని వైర్‌లెస్ మానిటరింగ్ స్టేషన్ ఇన్‌ఛార్జ్ మరియు మహారాష్ట్రలోని జాల్నాలోని ఇంటర్నేషనల్ మానిటరింగ్ ఎర్త్ స్టేషన్ హెడ్, టెలికమ్యూనికేషన్స్ డిపార్ట్‌మెంట్ (డాట్) ప్రధాన కార్యాలయానికి చెందిన అధికారితో కలిసి రిమోట్ సైట్‌ను సందర్శించారు. సందర్శన సమయంలో కమ్యూనికేషన్ టెక్నాలజీలో భారతదేశ శ్రేష్ఠతకు ప్రతిబింబంగా వారి ప్రయత్నాలను అభినందిస్తూ హెచ్ఏఎం ఆపరేటర్ల దృఢమైన అంకితభావాన్ని వారు ప్రశంసించారు.

సైట్‌లో "మేక్ ఇన్ ఇండియా" చొరవ పట్ల భారతదేశ నిబద్ధతను ప్రదర్శిస్తూ స్వీయరూపకల్పన మరియు స్థానికంగా అభివృద్ధి చేయబడిన చాలా కమ్యూనికేషన్ పరికరాలను ఉపయోగించి ఐదు అమెచ్యూర్ హై ఫ్రీక్వెన్సీ స్టేషన్‌లు మరియు ఒక అమెచ్యూర్ శాటిలైట్ స్టేషన్‌లు ఏర్పాటు చేయబడ్డాయి. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ ప్రాంతంలో పశ్చిమగోదావరి జిల్లాలో ఉన్న నాచుగుంట ద్వీపం (ఏఎస్-199) అనే విపత్తు పీడిత గ్రామం నుండి పనిచేస్తున్న ఈ ఆపరేటర్‌లు బంగాళాఖాతం తీరప్రాంతం వెంబడి ఉన్న తుఫాను షెల్టర్‌లను కమ్యూనికేషన్ కోసం తమ స్థావరంగా ఉపయోగించుకున్నారు.

ఈ యాత్రలో హెచ్ఏఎంల బృందం యూఎస్, కెనడా, జర్మనీ, జపాన్, దక్షిణాఫ్రికా, యూరప్, సౌత్ ఆసియా మొదలైన వాటితో సహా సుమారు 4,000 ప్రపంచ పరిచయాలను ఏర్పరచుకుంది. ప్రపంచవ్యాప్తంగా కమ్యూనికేషన్ లింక్‌లను ఏర్పాటు చేయడంలో వారి నైపుణ్యాన్ని ప్రదర్శిస్తుంది. అంతేకాకుండా వారు అత్యవసర కమ్యూనికేషన్ సంసిద్ధత గురించి అవగాహన పెంచడానికి అవకాశాన్ని ఉపయోగించుకున్నారు. సంక్షోభాల సమయంలో సమర్థవంతమైన కమ్యూనికేషన్ ప్రాముఖ్యత గురించి సమాజానికి అవగాహన కల్పించడానికి స్థానిక పాఠశాలలు మరియు గ్రామాలలో సెషన్లను నిర్వహించారు.

ఈ యాత్ర యొక్క విజయం హెచ్ఏఎం ఆపరేటర్ల సాంకేతిక నైపుణ్యాన్ని హైలైట్ చేయడమే కాకుండా ప్రకృతి వైపరీత్యాల నేపథ్యంలో సమాజ సంసిద్ధత ప్రాముఖ్యతను కూడా వివరిస్తుంది. వారి ప్రశంసనీయమైన ప్రయత్నాల ద్వారా బృందం ఔత్సాహిక రేడియో కార్యకలాపాల రంగంలో భారతదేశ సామర్థ్యాలను ప్రదర్శించడమే కాకుండా ఆపద కలిగించే ప్రాంతాల్లో అత్యవసర కమ్యూనికేషన్ పెంపొందించడంలో గణనీయంగా దోహదపడింది.

అమెచ్యూర్ రేడియో అనేది వాణిజ్యేతర ప్రయోజనాల కోసం రేడియో ఫ్రీక్వెన్సీ స్పెక్ట్రమ్‌ను ఉపయోగించడంతో కూడిన ఒక ప్రసిద్ధ అభిరుచి. హెచ్ఏఎం రేడియో ఆపరేటర్లు నియమించబడిన రేడియో ఫ్రీక్వెన్సీలను ఉపయోగించి కమ్యూనికేట్ చేస్తారు. పోటీలు, అత్యవసర కమ్యూనికేషన్ మద్దతు, ప్రయోగం, సాంకేతిక అభ్యాసం మరియు సమాజ భాగస్వామ్యం వంటి విభిన్న కార్యకలాపాలలో పాల్గొంటారు.

సాంకేతిక అభ్యాసం, కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ మరియు రేడియో తరంగాల ద్వారా గ్లోబల్ కనెక్టివిటీ యొక్క ప్రత్యేక నమ్మేళనాన్ని అందిస్తుంది. ఆవిష్కరణ మరియు సేవను వివరిస్తుంది.

ఐఓటిఏ లేదా ఐలాండ్స్ ఆన్ ది ఎయిర్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న రేడియో ఔత్సాహికులను దీవుల్లోని స్టేషన్‌లతో అనుసంధానించే మార్గదర్శక కార్యక్రమం. ఇది 1964లో స్థాపించబడింది. రేడియో సొసైటీ ఆఫ్ గ్రేట్ బ్రిటన్ (ఆర్ఎస్‌జిబి) సహకారంతో ఐఓటిఏ లిమిటెడ్‌చే నిర్వహించబడుతుంది. కమ్యూనికేషన్ కోసం ద్వీపాలను సమూహాలుగా వర్గీకరిస్తుంది. తాజా అప్‌డేట్‌ల కోసం ఔత్సాహికులు 425 డిఎక్స్ న్యూస్, డిఎక్స్-వరల్డ్,ఎల్ఈఎన్ నౌవెల్స్ డిఎక్స్, ది డైలీ డిఎక్స్ మరియు డిఎక్స్ న్యూస్ వంటి డిఎక్స్ సమాచార ప్రదాతలను సందర్శించవచ్చు.

డిఎక్సింగ్ ''దూరం'' అనే టెలిగ్రాఫిక్ సంక్షిప్తలిపి డిఎక్స్ నుండి తీసుకోబడింది. ఇది సుదూర రేడియో సిగ్నల్‌లను స్వీకరించడం మరియు గుర్తించడం లేదా ఔత్సాహిక రేడియో బ్యాండ్‌లలోని సుదూర స్టేషన్‌లతో రేడియో సంబంధాన్ని ఏర్పరుస్తుంది.

నూటికో కోటికో ఒక్కరు, ఎక్కడో ఎప్పుడో పుడతారు

-సమాజం కోసం సొంత స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మించి ఇచ్చిన నాగులకొండ గోపి సత్యనారాయణ

పాలకొల్లు ఫిబ్రవరి 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్); "నూటికో కోటికో ఒక్కరు, ఎక్కడో ఎప్పుడో పుడతారు" అన్న సామెతకు సార్థకత చేకూర్చారు నాగులకొండ గోపి సత్యనారాయణ. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు లోని శ్రీ సత్య సాయి నగర్ చిత్ర చెరువు గట్టులో తమ సొంత స్థలంలో శ్రీ సాయి గాయత్రి కమ్యూనిటీ హాల్ పేరుతో నాగులకొండ గోపి సత్యనారాయణ నిర్మించి సమాజానికి అంకితం చేసినట్లు కమ్యూనిటీ హాల్ అధ్యక్షులు ముదపాక శివ వర ప్రసాద్ రాజా,ప్రధాన కార్యదర్శి వింజరపు శంకరాచార్యులు, గౌరవ అధ్యక్షులు నాగులకొండ సదానందాచార్యులు, తెలిపారు. గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణ దాత బ్రహ్మశ్రీ నాగులకొండ గోపి సత్యనారాయణ ఆధ్వర్యంలో కమిటీ తేది. 17.9.2023 న ఏర్పాటు అయినది. సంఘీయుల నుండి విరాళాలు సేకరించి ఫస్ట్ ఫ్లోర్ డైనింగ్ హాల్ కు అనువుగా నిర్మించినారు. 'వెస్సో ట్రస్ట్' జన్మస్థలం పాలకొల్లు అయినందున వెస్సో ట్రస్ట్ సభ్యులు కూడా విరివిగా విరాళాలు ఇచ్చారు. మిగిలిన పనులు డైనింగ్ హాల్ సుందరీకరణ, టైల్స్, గోడలకు ఎలివేషన్, గ్లాస్ వర్క్ జనరేటరు, లిఫ్టు, అలాగే పైన స్లాబ్ పై పెళ్లివారికి 6 గదులు, రూఫ్ గార్డెన్ లునిర్మించవలసి ఉన్నది. ఈ నిర్మాణంలో ముఖ్య విశేషం ఏమనగా ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఏ ఒక్క రూపాయి సహాయం పొందలేదు. కమ్యూనిటీ హాల్ కు సంబంధించి మిగిలిన నిర్మాణముల కొరకు సంఘీయుల సహాయ సహకారాలు అందించవలసినదిగా కమిటి విజ్ఞప్తి చేసింది. ఈ కమ్యూనిటీ హాల్ ఇటీవల ప్రారంభమై అన్ని హంగులతో ఫంక్షన్ జరుపు కోవడానికి సిద్ధముగా ఉన్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశం లోకోశాధికారి పాలవలస స్వామి వరప్రసాద్ (శిల్పి),ఉపాధ్యక్షులు గొన్నాబత్తుల సత్యనారాయణ ,ఉప ప్రధాన కార్యదర్శి గురజాపు లాల్ బహదూర్ శాస్త్రి,కమిటీ నెంబర్స్ కడియం మురళి , ధవలేశ్వరం పావచార్యులు, లక్కోజు శంకరం , కర్రి మురళీకృష్ణ , గోల్తి రాము , శంబాని వీరాచార్యులు , చెల్లూరి ఆదిమూర్తి , మానేపల్లి ఈశ్వరరావు , పట్నాల విశ్వనాథం , గొన్నాబత్తుల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగులకొండ గోపి సత్యనారాయణ మ్దంపతులను వారు ఘనంగా సత్కరించారు.

హన్మకొండ, మహబూబ్ నగర్, నిజామాబాద్, సిద్దిపేట లలో ఆహార కల్తీ పరీక్ష కేంద్రాలు

-దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి అధ్యక్షుడు డా. పల్లెపాడు దామోదర్

హైదరాబాద్ ఫిబ్రవరి 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); నాచారం లో ఉన్నటువంటి రెండు రాష్ట్రాల మైక్రో బయాలజీ ఆహార కల్తీ పరీక్ష కేంద్రం ను సోమవారం దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి అధ్యక్షుడు డా. పల్లెపాడు దామోదర్, వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి, క్యాట్కో ఛైర్మన్ శంకర్ లాల్ చౌరాసియా, తెలంగాణా రాష్ట్ర వినియోగదారుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కాసు విశ్వేధర్ రాజు లకు హైదరాబాద్ లో ఉన్నటువంటి మైక్రో బయాలజీ లాబొరేటరీ విశిష్టత లను, ఆహార కల్తీని ధృవీకరించే ప్రత్యేకతలను చీఫ్ పబ్లిక్ అనలిస్ట్ జి. లక్ష్మీనారాయణ వినియోగదారుల ప్రతినిధులకు వివరించారు. ఆహార కల్తీ వల్ల మోసపోయామని ఎటువంటి అనుమానం కలిగినా, ఎవరైనా బాధితుడు రు. 200/- రుసుము చెల్లించి నాణ్యతా పరీక్షలు చేయించుకోవచ్చు నని చీఫ్ పబ్లిక్ అనలిస్ట్ జి. లక్ష్మీనారాయణ తెలిపారు. తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అధికారికంగా వినియోగదారులకు హైదరాబాద్ లోని లాబొరేటరీ అందుబాటులో ఉన్నదని ఆయన తెలిపారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో అమ్మకం జరుగుతున్న వివిధ రకాల వంట నూనెల్లో నాసిరకం క్రూ

హెచ్‌పిసిఎల్ గ్యాస్ నెట్‌వర్క్‌కు శంకుస్థాపన: జార్ఖండ్‌లో చారిత్రక మైలురాయి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:కేంద్ర పెట్రోలియం మరియు సహజ వాయువు మరియు గృహనిర్మాణ ఉపట్టణ వ్యవహారాల మంత్రి శ్రీ హర్దీప్ సింగ్ పూరి పిఎన్‌జీ మరియు సీఎన్‌జీ కోసం గొడ్డ-దుమ్కా భౌగోళిక ప్రాంతం (జీఏ)లో హెచ్‌పిసిఎల్‌కు చెందిన గ్యాస్ నెట్‌వర్క్‌కు శంకుస్థాపన చేసారు మరియు ఇండియన్ ఆయిల్ యొక్క పిఎన్‌జీను ప్రారంభించారు. జార్ఖండ్‌లోని డియోఘర్‌లో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ప్రాజెక్ట్ కింద ఇది ఏర్పాటు చేయబడింది. లోక్‌సభ సభ్యుడు శ్రీ నిషికాంత్ దూబే కూడా జార్ఖండ్‌లోని గొడ్డా నుండి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గొడ్డ-దుమ్కా జీఏలో హెచ్‌పిసిఎల్ యొక్క దూరదృష్టి గల గ్యాస్ నెట్‌వర్క్ ఆరు జిల్లాల్లో విస్తరించి ఉంది. ఇది 14507 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉంది మరియు 14 లక్షల కుటుంబాల జీవితాలను ప్రభావితం చేస్తుంది. ఈ ప్రాజెక్టు పెట్టుబడి వ్యయం రూ. 1750 కోట్లు. ఈ ప్రాజెక్ట్ గొడ్డా, దుమ్కా, పోరియాహత్, షికారిపరా, జర్ముండి, మహాగామా, పథర్గామా, జమ్తారా, మిహిజాం, పాకుర్, లితిపరా మరియు సాహిబ్‌గంజ్ వంటి ప్రాంతాలకు జీవం పోస్తుంది. 370 కి.మీ ఉక్కు మరియు పుష్కలమైన ఎండిపిఈతో కూడిన బలమైన గ్యాస్ నెట్‌వర్క్ గృహాలకు క్రమక్రమంగా పైపుల గ్యాస్ కనెక్షన్‌లను అందిస్తుంది. స్థిరమైన రవాణా పరిష్కారాల యొక్క కొత్త శకానికి నాంది పలికేందుకు 100 సిఎన్‌జీ స్టేషన్ల ఏర్పాటు ప్రణాళికలు ఉన్నాయి.

దియోఘర్‌లో ఇండియన్ ఆయిల్ పిఎన్‌జీ ప్రాజెక్ట్ 6264 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో మూడు జిల్లాల్లో ఉంది. ఇది 6 లక్షల కంటే ఎక్కువ గృహాలకు చేరువైంది. రూ. 303 కోట్ల పెట్టుబడితో ఈ కార్యక్రమం 2027 నాటికి 30,000 కుటుంబాలను 350 కి.మీ ఎండిపీఈ నెట్‌వర్క్‌ని ఏర్పాటు చేయడం ద్వారా అనుసంధానం చేయడానికి సిద్ధంగా ఉంది. దియోఘర్ వాన్‌గార్డ్‌గా ఇది ప్రారంభమయింది. సంతాల్ పరగణా డివిజన్‌లో పిఎన్‌జీని స్వీకరించిన మొదటి జిల్లాగా అవతరించింది. ఇంధన సదుపాయం మరియు సుస్థిరత దిశగా మార్పును ఇది తెలియజేస్తుంది.

ఈ ప్రాజెక్టులు నివాసితుల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు మరియు వాణిజ్య మరియు పారిశ్రామిక రంగాలలో వృద్ధిని ఉత్ప్రేరకపరుస్తాయి. ఒక్క డియోఘర్‌లోని 30,000 కుటుంబాలు మరియు 100 వాణిజ్య/పారిశ్రామిక సంస్థలు పిఎన్‌జీ కనెక్షన్‌ల నుండి ప్రయోజనం పొందుతాయి. అవాంతరాలు లేని మరియు ఆర్థిక ఇంధనానికి ప్రాప్యతను అందిస్తాయి. పైప్డ్ నేచురల్ గ్యాస్ (పిఎన్‌జి) ప్రయోజనాలను 2 లక్షల కుటుంబాలు మరియు వాణిజ్య/పారిశ్రామిక సంస్థలకు విస్తరింపజేస్తుంది. ఇది గొడ్డ-దుమ్కా వద్ద పర్యావరణ అనుకూలమైన, విశ్వసనీయమైన మరియు నిరంతరాయ ఇంధన సరఫరాను నిర్ధారిస్తుంది. ఈ కార్యక్రమాలు కస్టమర్ అనుభవానికి ప్రాధాన్యతనిస్తాయి. వంట ఇంధనాన్ని నేరుగా వంటశాలలలో అందుబాటులో ఉంచడంతో పాటు సమయాన్ని మరియు ఖర్చును ఆదా చేస్తాయి. అంతేకాకుండా గణనీయమైన ప్రత్యక్ష మరియు పరోక్ష ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఈ ప్రాంతం అంతటా సామాజిక-ఆర్థిక శ్రేయస్సుకు ఈ కార్యక్రమం తోడ్పాటును అందిస్తుంది.

పిఎన్‌జీ ప్రాజెక్ట్ శంకుస్థాపన కార్యక్రమం మరియు ప్రారంభోత్సవం జార్ఖండ్ నివాసితులకు స్వచ్ఛమైన మరియు స్థిరమైన ఇంధన పరిష్కారాలను అందించే దృక్పథాన్ని సాకారం చేయడంలో ఒక ముఖ్యమైన పురోగతిని సూచిస్తుంది.

నిరంతర పునరుత్పాదక ఇంధన సరఫరా కోసం బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ల విస్తరణ వ్యవస్థకు ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26: నిరంతర పునరుత్పాదక ఇంధన సరఫరా కోసం బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ల విస్తరణ వ్యవస్థకు కేంద్ర విద్యుత్ మరియు నూతన పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి శ్రీ. ఆర్. కె. సింగ్ ఆమోదం తెలిపారు. వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (ఎఉఈ) కింద 4,000 మెగావాట్ల (ఓచిష్ట) సామర్థ్యంతో బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ అభివృద్ధిపై మంత్రి 2024 ఫిబ్రవరి 22న ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశానికి విద్యుత్ మంత్రిత్వ శాఖ, నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ, సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ, సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, గ్రిడ్ ఇండియా ఎన్టీపీసీ విద్యుత్ వ్యాపార నిగమ్ లిమిటెడ్ (ఔఎఔ) సీనియర్ అధికారులు హాజరయ్యారు.

సమావేశంలో అధికారులను ఉద్దేశించి మాట్లాడిన విద్యుత్,నూతన, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ఇటీవలి సంవత్సరాలలో బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ (బిఈఎస్ఎస్) ధర తగ్గిందని అన్నారు. వేగంగా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, ఇంధన పరివర్తన అవసరాలను తీర్చడానికి బిఈఎస్ఎస్ సామర్థ్యాన్ని ఎక్కువ చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో పగటిపూట అదనపు సౌరశక్తి, సాయంత్రం అదనపు పవన శక్తిని వినియోగించాల్సి ఉంటుందన్నారు. తగిన నిల్వ వ్యవస్థను ఏర్పాటు కానీ పక్షంలో ఇంధన వనరులు వృధా అవుతాయన్నారు. ఇంధన వనరులను నిల్వ చేసి అవసరమైనప్పుడు వాటిని వినియోగించుకోవచ్చని మంత్రి పేర్కొన్నారు. పెట్టుబడులు రావడానికి వీలుగా తగిన వ్యవస్థను రూపొందించాల్సి ఉంటుందన్నారు. సమీప భవిష్యత్తులో వ్యవస్థ అమలు లోకి రావడానికి అవసరమైన అన్ని చర్యలను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. సంవత్సరం పొందవున్న అవసరమైన విద్యుత్ సరఫరా చేయడానికి ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందన్నారు.

గ్రిడ్‌ను స్థిరీకరించడంతోపాటు డిమాండ్ ఎక్కువగా ఉన్న సమయంలో విద్యుత్‌ను పంపిణీ చేయడానికి బిఈఎన్ఎన్ ను ఏ విధంగా వినియోగించాలి అన్న అంశంపై సమావేశంలో చర్చించారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థలో వివిధ మార్కెట్ విభాగాల ద్వారా విద్యుత్ సరఫరా చేయాలని నిర్ణయించారు. పునరుత్పాదక వనరులుగా ఉన్న సౌర, పవన వనరులను ఉపయోగించి ఉత్పత్తి చేయబడిన విద్యుత్ ను ఉపయోగించి బిఈఎస్ఎస్ ఛార్జింగ్ అవుతుంది.

కౌమార బాలికలలో పౌష్టికతను మెరుగుపరచడం కోసం ఎంఒడబ్ల్యుసిడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:సహకార, సమన్వయ యత్నాల ద్వారా మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ (డబ్ల్యుసిడి), ఆయుష్ మంత్రిత్వ శాఖ సాంప్రదాయ విజ్ఞానం, ఉమ్మడి యోగా ప్రోటోకళ్ళ ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించడం, స్థానికంగా పండించే ఆరోగ్యకరమైన, సంపూరణ ఆహార పదార్థాల వినియోగం ద్వారా ఆహార వైవిధ్యాన్ని ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్నాయి.

ఈ సహకారాన్ని మరింత బలోపేతం చేసేందుకు రేపు (25 ఫిబ్రవరి 2024(న విజ్ఞాన్‌భవన్‌లో కేంద్ర మహిళ, శిశు అభివృద్ధి మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీమతి స్మృతి జుబిన్ ఇరానీ, కేంద్ర ఆయుష్, రేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ అధ్యక్షతన జాతీయ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

ఈ కార్యక్రమం సందర్భంగా, 5 ఉత్కర్ష్ జిల్లాల్లో కౌమార బాలికల పౌష్టికాహార స్థాయిని మెరుగుపరచడాన్ని సాధించేందుకు మహిళా, శిశు అభివృద్ధి శాఖ, ఆయుష్ మంత్రిత్వ శాఖల మధ్య ఒక అవగాహనా పత్రంపై సంతకాలు జరుగనున్నాయి.

మహిళలు, పిల్లలలో సంపూర్ణ శ్రేయస్సును ప్రోత్సహించడానికి ఆధునిక ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలు, సాంకేతికతలను పొందుపరుస్తూనే ఆయుర్వేద వంటి సంప్రదాయ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థల బలాన్ని ఉపయోగించుకునేందుకు ఈ ఏకీకరణ ప్రయత్నిస్తుంది.

మహిళా, శిశు అభివృద్ధి గొడుగు కార్యక్రమం అయిన సక్షమ్ అంగన్‌వాడీ ఉ పోషన్ 2.0 (పోషన్ 2.0) లో సాంప్రదాయక విజ్ఞానం, అభ్యాసాలలో పాతుకుపోయిన పౌష్టికాహార పరిష్కారాలు ఒక ముఖ్యమైన భాగం. ఈ కార్యక్రమం కింద చొరవలు, వ్యూహాలు కీలకమైన మంత్రిత్వ శాఖలు, విభాగాలతో, రాష్ట్రాలు/ కేంద్ర పాలిత ప్రాంతాలతో కలిసి బహుళ రంగాల విధానం ద్వారా పౌష్టికాహార లోపాన్ని ఎదుర్కొనడానికి ప్రయత్నిస్తాయి. ఎదుగుదల లేకపోవడాన్ని, క్షయింపచేసే వ్యాధిని, రక్తహీనత, తక్కువ బరువుతో జననాలను తగ్గించడానికి పోషణ్ 2.0 సామాన్య మౌలికాంశం అయిన ఆయుష్ ద్వారా పౌష్టికాహార లోటును తగ్గించడమే కాక తల్లి పోషకాహారం, శిశువులు, చిన్నపిల్లల ఆహార నియమాలు, ఎంఎఎం/ ఎస్ఎఎం పిల్లల చికత్స, సంక్షేమంపై దృష్టి పెడుతుంది. పోషన్ మాహ్ ఉ పోషన్ పక్వాడా వంటి జాతీయ సంఘ కార్యక్రమాల కింద ప్రవర్తనలో మార్పు కమ్యూనికేషన్ వంటి కీలక కార్యకలాపాలను కూడా నిర్వహిస్తారు.

సంగారెడ్డి జిల్లాలో ఇద్దరు చైన్ స్నాచర్లు అరెస్ట్.. 10 తులాల బంగారం సీజ్

సంగారెడ్డి, ఫిబ్రవరి 26 (నేటినిజం ప్రతినిధి):సంగారెడ్డి జిల్లాలో ఇద్దరు చైన్ స్నాచర్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. అమీన్‌పూర్ మండలం కిష్టారెడ్డిపేట్ వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న వారిద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చైన్ స్నాచర్ల నుంచి 10 తులాల బంగారం, 2.5 కేజీల వెండి, రూ. 25 వేల నగదు, 20 డాలర్లు, రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. గత పదిహేను రోజుల నుంచి అమీన్‌పూర్ ఏరియాలో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతున్నారని పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు నిఘా ఉంచి వారిని సోమవారం పట్టుకున్నారు.

నిందితులను అమరాజ్ కుమార్ రెడ్డి అలియాస్ మున్నిత్తం అమరాజ్ కుమార్ అలియాస్ డాల్(24), తిప్పనబోయిన సాయి కృష్ణ అలియాస్ సాయిగా పోలీసులు గుర్తించారు. అమరాజ్‌ది రామాంతపూర్ కాగా, సాయిది చాంద్రాయణగుట్ట అని తెలిపారు.

గత 12 ఏండ్ల నుంచి వీరిద్దరూ స్నేహితులు. గంజాయి, మద్యానికి బానిసగా మారారు. దీంతో డబ్బు కోసం ఇండ్లలో దొంగతనాలకు పాల్పడటం, చైన్ స్నాచింగ్ చేయడం ప్రారంభించారు. వీరిద్దరిపై హైదరాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లాల్లో 40కి పైగా కేసులు నమోదు అయ్యాయి. జైలుకు కూడా వెళ్లొచ్చారు.

చంద్రబాబుతో ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధుల భేటీ

అమరావతి, ఫిబ్రవరి 26:టీడీపీ అధినేత చంద్రబాబును ఏపీయూడబ్ల్యూజే (ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్) ప్రతినిధులు కలిశారు. రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలపై చంద్రబాబుకు వినతిఐ త్రం అందించి అందులోని అంశాలను మేనిఫెస్టోలో అంశాలను పొందుపర్చాలని కోరారు.జర్నలిస్టుల సంఘం ప్రతినిధుల సమస్యలను విన్న చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన పథకాలను మళ్లీ ప్రవేశపెడతామని జర్నలిస్టులకు హామీ ఇచ్చింది. జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు ఉచిత వాతావరణం కల్పిస్తామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్దన్, ఐజేయూ జాతీయ కార్యదర్శి సోమ సుందర్, చావా రవి తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చింది చిరు కానుకే కానీ.. ఎంతో సంతోషాన్నిచ్చింది : కేటీఆర్

హైదరాబాద్, ఫిబ్రవరి 26: 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమం ద్వారా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎంతో మందికి చేయూతనిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా పదో తరగతి పరీక్షలకు హాజరు కాబోయే విద్యార్థులకు కేటీఆర్ చిరు కానుక అందించారు.

తన నియోజకవర్గం రాజన్న సిరిసిల్లకు చెందిన ఓ 3 వేల మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులను అందజేశారు. వారందరికీ కేటీఆర్ ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ విషయాన్ని కేటీఆర్ ట్విట్టర్ వేదికగా వెల్లడిస్తూ.. ఇచ్చింది చిన్న కానుకే కానీ.. ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు.

గతేడాది మార్చి నెలలో 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుతున్న 2 వేల మంది విద్యార్థులకు కేటీఆర్ డిజిటల్ ట్యాబ్‌లను పంపిణీ చేసిన సంగతి తెలిసిందే.

బసోలి హెరిటేజ్ టౌన్ భవిష్యత్తులో అరోమా అంకుర సంస్థల గమ్యస్థానంగా అభివృద్ధి చెందుతుంది: డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:ఈ రోజు మాట్లాడుతూ, జమ్మూ-కశ్మీర్ లోని కతువా జిల్లాలోని బసోలిని రాబోయే సంవత్సరాల్లో హెరిటేజ్ టౌన్, అరోమా అంకురసంస్థల గమ్యస్థానంగా అభివృద్ధి చేయనున్నట్లు కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ సహాయమంత్రి (స్వతంత్ర బాధ్యత), ప్రధానమంత్రి కార్యాలయం, సిబ్బంది, ప్రజా పిర్యాదులు, పింఛన్లు, అణుశక్తి, అంతరిక్ష శాఖ ల సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ బసోలిలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా లావెండర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.బసోలిని గత ప్రభుత్వాలు ఎప్పుడూ నిర్లక్ష్యానికి గురిచేశాయని, అందువల్ల ఈ కంది ప్రాంతంలో ఇప్పటికీ అభివృద్ధి లోటు కనిపిస్తోందనీ, డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

వికసిత్ భారత్, వికసిత్ జమ్మూ-కశ్మీర్ ను రూపొందించాలనే భారత ప్రధానమంత్రి దార్శనికతను డాక్టర్ జితేంద్ర సింగ్ పునరుద్ఘాటిస్తూ, పేదలు, రైతులు, యువత, నారీ శక్తిపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలియజేశారు. ఈ ప్రభుత్వం 'సబ్-కా-సాత్, సబ్-కా-వికాస్' మంత్రాన్ని విశ్వసిస్తున్నందున పేదలు, రైతులు, యువత, నారీ శక్తి వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా సాధికారత పొందిందని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

రోడ్డు, రహదారుల అభివృద్ధి గురించి డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, ఉత్తర భారతదేశపు మొట్టమొదటి కేబుల్-స్టేడ్-బ్రిడ్జ్ అటల్ సేతు, కీరియన్-గాంధ్యాల్ వద్ద జమ్మూ-కశ్మీర్ కు చెందిన మొదటి అంతర్-రాష్ట్ర వంతెన మొదలైనవి ఎవ్వరూ ఊహించని అభివృద్ధికి మూలస్తంభాలుగా నిలిచాయని పేర్కొన్నారు.

శ్రీ నరేంద్ర మోదీ 2014లో భారతదేశానికి ప్రధానమంత్రి కాకపోతే, గత 70 ఏళ్లుగా నిలిచిపోయిన షాపూర్-కంది ప్రాజెక్టు మళ్లీ ప్రారంభించబడేది కాదని, డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు. అనేక విధాలుగా ఈ ప్రాంతానికి జీవనాడి అయినందున, ఈ ప్రాంతంలోని 4000 ఎకరాల వ్యవసాయ భూమికి నీరందించే అవకాశం ఉన్నందున ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ ప్రాజెక్టుకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చారని డాక్టర్ జితేంద్ర సింగ్ వివరించారు.

అరోమా మిషన్ ను మన పొరుగు రాష్ట్రాలైన ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్ లు ప్రారంభించాయని డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు. ఈ నియోజకవర్గం భారతదేశంలో పర్పుల్ విప్లవానికి పుట్టినిల్లు అయినందున, బసోఫ్లా ఇక్కడ లావెండర్ సాగును ప్రారంభించటానికి వెనుకాడకూడదు, ఇది ఈ ప్రాంత వ్యవసాయదారుల ఆదాయాన్ని అనేక రెట్లు పెంచుతుందని ఆయన వివరించారు.

15 రోజులలో ఉద్యోగ ఖాళీలు భర్తీకై నోటిఫికేషన్లు జారీ చేయాలి

-లేనియెడల రాష్ట్ర వ్యాప్త ఉద్యమం

-యునివర్సిటి మరియు నిరుద్యోగం సంఘంల సమావేశం డిమాండ్

హైదరాబాద్, ఫిబ్రవరి 26: రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న 2.50 లక్షల ఉద్యోగాల భర్తీ కై నోటిఫికేషన్లు15 రోజులలో జారీ చేయాలనీ లేని పక్షంలో పెద్దఎత్తున రాష్ట్ర వ్యాప్త ఆందోళన చేపడుతామని జాతీయ బీ.సి సంక్షేమ సంఘం అద్యక్షులు ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. ఈ రోజు విద్యానగర్ బీసీ భవన్ లో ఉస్మానియా, కాకతీయ, తెలంగాణా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు ? నిరుద్యోగ సంఘంలలో నాయకులు సమావేశం అయ్యారు. ఇదిగో- అదిగో నోటిఫికేషన్లు అంటూ 14 నేలల నుంచి నిరుద్యోగులకు ఆశలు కల్పిస్తున్నారు. జోసల్ విధానం పూర్తి అయ్యనీది. ఉద్యోగాల కేటాయింపు పూర్తి అయ్యనీది. నోటిఫికేషన్లకు ఎలాంటి చట్టపరమైన, న్యాయపరమైన పరిపాలనపరమైన అవరోదాలు లేవు. కానీ ప్రభుత్వం ఉద్దేశ్యపుర్వకగా జాప్యం చేస్తుందని ఆయన ఆరోపించారు. ఈ సమావేశంలో నిరుద్యోగ జేఏసి చైర్మన్ నీల వెంకటేష్, ప్రభాకర్, పి. బ్రహ్మయ్య, జి. రాజ్యలక్ష్మి, వెంకటేష్ తదితరులు ప్రసంగిచారు.

రైతుల పట్ల మోదీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు : సీపీఐ నారాయణ

హైదరాబాద్, ఫిబ్రవరి 26: రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని కోరుతూ ఢిల్లీ సరిహద్దులలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై మోదీ ప్రభుత్వం క్రూరమైన అణచివేతకు పాల్పడుతుందని సీపీఐ జాతీయ కార్యదర్శి డా.కె. నారాయణ తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతుల బాధల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రైతుల నిరసనకు వ్యతిరేకంగా మోదీ ప్రభుత్వ భారీ పోలీసు-సైనిక అణిచివేతను నిరసిస్తూ ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం సీపీఐ భారీ ప్రదర్శన నిర్వహించింది. సీపీఐ శ్రేణులు ఎర్ర జెండాలు, ప్లకార్డులు చేతబూని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేస్తూ, ఆందోళనలు చేస్తున్నరైతు సమాజానికి సంఘీభావం తెలిపారు.

ఈ నిరసనలో డా.కె. నారాయణతోపాటు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పశ్యపద్మ, కలవేణి శంకర్, ఎన్. బాలమల్లేష్, ఈటీ నరసింహ, సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్. ఛాయాదేవి, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాల్కాముల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ.. రైతుల ఆందోళనను అణిచివేయాలనే ధోరణితో మోదీ ప్రభుత్వం ముందుకుసాగుతుందని, పోలీసులతో పాశవికంగా దాడులు చేయిస్తూ హత్యాకాండను సృష్టిస్తుందని ఆరోపించారు. పంజాబ్-హర్యానా సరిహద్దులో నిరసన తెలుపుతున్న రైతుపై జరిగిన పోలీస్ కాల్పుల్లో శుభకరన్ సింగ్ అనే రైతు మృతి ఘటనపై కేంద్ర ప్రభుత్వంపై హత్య కేసు నమోదు చేయాలని అయన డిమాండ్ చేశారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న ప్రధాని మోదీ తప్పుడు వాగ్దానాలు చేసి, రైతులను పరిగణనలోకి తీసుకోకుండా రైతు వ్యతిరేక చట్టాలను ప్రయోగించి బడా వ్యాపారులకు వ్యవసాయాన్ని అప్పగించే ప్రయత్నాలను బీజేపీ ప్రభుత్వం చేస్తుందని మండిపడ్డారు. పంటలకు కనీస మద్దతు ధరపై కేంద్రం చట్టపరమైన హామీ ఇవ్వాలని డిమాండ్ డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించకుంటే దేశ వ్యాపంగా ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

నిన్న ప్రారంభించారు .. నేడు కొట్టుకు పోయింది

అమరావతి, ఫిబ్రవరి 26:విశాఖపట్నంలోని ఆర్కే బీచ్‌లో ఆదివారం ఫ్లోటింగ్ బ్రిడ్జి పర్యాటకులకు అందుబాటులోకి వచ్చిన విషయం తెలిసిందే. రూ.1.60 కోట్లతో ఏపీ ప్రభుత్వం ఈ బ్రిడ్జిని ఏర్పాటు చేసింది.

ప్రారంభించిన రెండో రోజే ఫ్లోటింగ్ బ్రిడ్జి తెగిపోయింది.చివరి ఫ్లాట్ ఫామ్ భాగం సముద్రంలోకి కొట్టుకుపోయింది. అదృష్టవశాత్తు ప్రమాద సమయంలో అందులో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఈ బీచ్‌లో ఏర్పాటు చేసిన ఫ్లోటింగ్ వంతెన వల్ల ఇక్కడ పర్యాటకుల సంఖ్య పెరుగుతుందని అందరూ భావించారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకు సగం స్థానాలు ఇవ్వాల్సిందే...

-బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్

హైదరాబాద్ ఫిబ్రవరి 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ప్రస్తుతం జరగబోయే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీలు బీసీలకు జనాభా దామాషా ప్రకారం సగం పార్లమెంట్ స్థానాలను కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తెలంగాణలో 17 పార్లమెంటు స్థానాలకు గాను 9 పార్లమెంటు స్థానాలు బీసీలకు ఇవ్వాలని ఆయన కోరారు గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీసీలకు ఇన్ని అన్ని టికెట్లు ఇస్తాం అన్ని చెప్పి మోసం చేశారనిఈ ఎన్నికల్లోనైనా బీసీలకు 9 పార్లమెంట్ స్థానాలు కేటాయించాలని ఆయా రాజకీయ పార్టీలను ఆయన డిమాండ్ చేశారు బీసీలకు కావాల్సింది రాయితీలు కాదని రాజ్యాధికారంలో వాటా కావాలని రాజ్యాధికారం బీసీలకు సాధించినప్పుడే బీసీల ఆత్మగౌరవం పెరుగుతుందని ఆయన అన్నారు ఈరోజు బిజెపి ప్రకటించిన 6 పార్లమెంట్ స్థానాల్లో మూడు బీసీలకు కేటాయించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు ఇదె విధంగా మూడు పార్టీలు సగం పార్లమెంటు స్థానాలు బీసీలకు ఇస్తేనే వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీలకు బీసీలు ఓట్లు వేస్తారని లేకుంటే తగిన బుద్ధి చెప్పడానికి బీసీలు సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు

'భూతద్ధం భాస్కర్ నారాయణ' మూవీ బిగ్ టికెట్‌ను లాంచ్ చేసిన ఎమ్మెల్యే హరీష్ రావు

హైదరాబాద్, ఫిబ్రవరి 26: టాలీవుడ్ యువ నటుడు శివ కందుకూరి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'భూతద్ధం భాస్కర్ నారాయణ' . ఈ సినిమాకు పురుషోత్తం రాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. స్నేహాల్, శశిధర్, కార్తీక్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. మార్చి 1వ తేదీన ఈ సినిమా రిలీజ్ కానుంది. ఇక విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ కానున్నాయి. ఈ నేపథ్యంలో మూవీ బిగ్ టిక్కెట్‌ను బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే హరీష్ రావు లాంచ్ చేశాడు. అనంతరం మాట్లాడుతూ.. ఈ సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నట్లు తెలిపాడు. ఈ విషయాన్ని మేకర్స్ సోషల్ మీడియాలో వెల్లడించారు.ఇక ఈ సినిమా కథ విషయానికి వస్తే.. కర్ణాటక ఆంధ్ర బోర్డర్‌లో జరిగిన వరుస హత్యల ఆధారంగా ఈ సినిమా రానున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ హత్యలు ఎవరు చేశారు అని కనిపెట్టే డిటెక్టివ్ భాస్కర్ నారాయణ పాత్రలో శివ కందుకూరి నటిస్తున్నాడు. క్రైమ్ థ్రిల్లర్‌గా రానున్న ట్రైలర్ ప్రస్తుతం యుట్యూబ్‌లో రికార్డు వ్యూస్‌తో దూసుకుపోతుంది. ఈ సినిమాలో రాశి సింగ్ కథానాయికగా నటిస్తుండగా.. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నాడు.

మెగా డీఎస్సీ ప్రకటించి 25వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలి

- విద్యాశాఖ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించిన నిరుద్యోగులు

హైదరాబాద్ ఫిబ్రవరి 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);మెగా డిఎస్సి ప్రకటించి 25 వేల పోస్టులు భర్తీ చేయాలని అలాగే టేట్ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ వేలాదిమంది నిరుద్యోగులు విద్యాశాఖ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించారు. టీచర్ పోస్టులు భర్తీ చేయాలి పాఠశాలలో పటిష్టం చేయాలి అంటూ నినాదాలు ఇచ్చారు. డిఎస్సిలో 6000 కాదు- 25 వేల టీచర్ పోస్ట

నూతన డిపిఆర్ఓను కలిసిన కళాకారులు

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 26:(నేటినిజం ప్రతినిధి): రాజన్నం రిసిల్ల జిల్లా నూతన పౌరసంబంధాలఅధికారి వంగరి శ్రీధర్ ని సోమవారం కళాకారులు మర్యాద పూర్వకంగా కళశారు. ఈ సందర్భంగా డీపీఆర్వో శ్రీధర్ కు రాజన్న ప్రసాదమును అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కళాసంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు కళాతపస్వి యెల్ల పోశెట్టి కళాకారులందర్నీ పరిచయం చేశారు. కళాకారుల సమస్యలను తెలియజేశారు. అలాగే హైదరాబాద్ కు బదిలీపై వెళ్లిన పౌరసంబంధాల శాఖ ఏడి మామిండ్ల దశరథని సత్కరించి, రాజన్న ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాసాంస్కృతిక కళాసంస్థల సమాఖ్య, వేములవాడ నృత్యకళానికేతన్ సేవాసంస్థ, కళా సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు కళాతపస్వి యెల్ల పోశెట్టి, గౌరవ అధ్యక్షులు బొడ్డు రాములు, జిల్లా అధ్యక్షులు సావనపల్లి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి వారాల దేవయ్య, గౌరవ అధ్యక్షులు కనపర్తి హనుమాన్ సేవాసంస్థ అధ్యక్షులు మానువాడ లక్ష్మీనారాయణ, ముస్తాబాద్ మండల అధ్యక్షులు సుద్దాల దేవయ్య, బోయిన్పల్లి మండల ప్రధాన కార్యదర్శి బిల్ల వెంకట నరసయ్య, వేములవాడ మండల కోశాధికారి మామిడ్ల సత్తయ్య, కోనంరావుపేట మండల సంయుక్త కార్యదర్శి మారుపాక ప్రశాంత్, చందుర్తి మండల మహిళా అధ్యక్షురాలు పడిగేల స్వప్న, కోన గీత, కోన లావణ్య, పల్లికొండ ప్రవళిక, సంద్ర రేవతి, గండ్ర నవ్య, కోన నాగరాణి-తదితర కళాకారులు పాల్గొన్నారు.

ముంబైలో అంగరంగ వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

తిరుపతి, ఫిబ్రవరి 26: ముంబై మహానగరంలోని తూర్పు దోంభివలి ప్రాంతంలో వేంకటేశ్వర స్వామి వారి కల్యాణం వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆలయంలో ఆదివారం రాత్రి తిరుమల శ్రీవారి ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా శ్రీవారు శ్రీదేవి, భూదేవి ఉత్సవ విగ్రహాలకు కల్యాణోత్సవం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే, ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ మాట్లాడుతూ, టీటీడీ నిర్వహిస్తున్న సనాతన హిందూ ధర్మ ప్రచారాన్ని అభినందించారు. స్వామివారి కల్యాణం లో పాల్గొనడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కల్యాణోత్సవం లో టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి, ఈవో ధర్మారెడ్డి, ఎంపీ శ్రీకాంత్ షిండే, శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు, వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు అన్నమాచార్య సంకీర్తనలు ఆలపించారు.ల

ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

-కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి

సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు నిషేధం

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 26:(నేటినిజం ప్రతినిధి): ఇంటర్మీడియట్ పరీక్షలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్ష సమయానికంటే విద్యార్థులు గంట ముందే చేరుకోవాలి. సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు నిషేధించారు.

ఉదయం 9 గంటల నుంచి.. జిల్లా లోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలకు చెందిన ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 4609, సెకండ్ ఇయర్ విద్యార్థులు 3934 పరీక్షకు హాజరు కానున్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ఈ నెల 28వ తేదీ నుంచి వచ్చే నెల (మార్చి 19వ తేదీ) దాకా నిర్వహించనున్నారు. పరీక్షలు ఉదయం 9 గంటలకు మొదలై పగలు 12 గంటల దాకా చేపట్టనున్నారు. జిల్లాలో మొత్తం 18 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. గవర్నమెంట్ జూనియర్ కాలేజీ బాయ్స్ సిరిసిల్ల, సెన్ గవర్నమెంట్ జూనియర్ కాలేజీ గర్ల్స్ సిరిసిల్ల, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ కోనరావుపేట, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ఇల్లంతకుంట, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ వేములవాడ, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ చందుర్తి, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ రుద్రంగి, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ గంభీరావుపేట్, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ముస్తాబాద్, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ఎల్లారెడ్డిపేట్, టీఎస్ డబ్ల్యూఆర్ఎస్ జూనియర్ కాలేజీ(బాలికల) బద్దెనపల్లి, శ్రీ కృష్ణదేవరాయ జూనియర్ కాలేజీ అనంతనగర్ సిరిసిల్ల, సహస్ర జూనియర్ కాలేజీ సిరిసిల్ల, సాయి శ్రీ జూనియర్ కాలేజీ అనంతనగర్ సిరిసిల్ల, పవిత్ర జూనియర్ కాలేజీ వేములవాడ, వివేకానంద జూనియర్ కాలేజీ సాయి నగర్ వేములవాడ, రాచర్ల జూనియర్ కాలేజీ గొల్లపల్లి, సుమిత్ర శ్రీ ఒకేషనల్ జూనియర్ కాలేజీ వేములవాడలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు.

144 సెక్షన్ అమలు..

ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ అమలు చేయనున్నారు. అలాగే పరీక్ష కేంద్రాల సమీపంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ జిరాక్స్ దుకాణాలు మూసివే యాలని, పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావద్దని అధికారులు సూచించారు.

పర్యవేక్షణకు బృందాలు..

పరీక్షల పర్యవేక్షణకు వివిధ శాఖల అధికారులతో బృందాలు ఏర్పాటు చేశారు. డీఈఓలు ఇద్దరు, చీఫ్ సూపరింటెండెంట్లు 18, డిపార్ట్ మెంటల్ అధికారులు 18, అదనపు చీఫ్ సూపరింటెండెంట్లు 7, సిట్టింగ్ స్క్వాడ్ ఇద్దరు, ఫ్లయింగ్ స్క్వాడ్ ముగ్గురు, కస్టోడియన్స్ ముగ్గురిని నియమించారు.

విద్యార్థుల్లో ఒత్తిడి దూరం చేసేందుకు టెలీ మానస్

ఇంటర్ పరీక్షలకు రాసే విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని, భయాన్ని దూరం చేసేందుకు టెలీ మానస్ అనే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. రెండు టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నంబర్లు 14416, 1800914416 అందుబాటులో ఉంచింది. జిల్లాలో సైతం ఒక హెల్ప్ లైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇక్కడి నంబర్ 9440599965.

గంట ముందే చేరుకోవాలి

పరీక్షలు రాసే విద్యార్థులు కేంద్రాలకు గంట ముందే చేరుకోవాలి. పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయాలని మోహన్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి తెలిపారు.

ఆది శ్రీనివాస్ పై అభిమానం చాటుకున్న షేక్ ఫిరోజ్ పాషా

-మొక్కు నెరవేరడంతో పెద్దగుట్ట దర్గాకు పాదయాత్ర



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 26:(నేటినిజం ప్రతినిధి): ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పై అభిమానం చాటుకున్న షేక్ ఫిరోజ్ పాషాతెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో వేములవాడ శాసనసభ్యులుగా ఆది శ్రీనివాస్ ఘన విజయం సాధించాలని మొక్కిన మొక్కు నెరవేరడంతో సోమవారం కోనరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా తన స్వగ్రామం బావుసాయిపేట గ్రామం నుంచి నిజామాబాద్ జిల్లాలోని బడా పహాడ్ పెద్దగుట్ట దర్గా వరకు పాదయాత్ర చేపట్టారు. నేటి నుంచి పాదయాత్రగా వెళ్లి, ఈనెల 29న దర్గాకు చేరుకొని మొక్కులు చెల్లించుకొనునట్లు షేక్ ఫిరోజ్ పాషా తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లోని ఎఫ్‌సీవీ పొగాకు రైతులకు వడ్డీ రహిత రుణాలను ఆమోదించిన భారత ప్రభుత్వం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:మన దేశంలో, 'ఫ్లూ క్యూర్డ్ వర్జీనియా' (ఎఫ్‌సీవీ) పొగాకును ప్రధానంగా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో పండిస్తున్నారు. ప్రస్తుతం, ఆంధ్రప్రదేశ్‌లో 42,915 ఎఫ్‌సీవీ పొగాకు నమోదిత రైతులు ఉన్నారు, పంట సీజన్ కొనసాగుతోంది. కర్ణాటకలో 39,552 ఎఫ్‌సీవీ పొగాకు సాగుదార్లు ఉన్నారు, పంట వేలం జరుగుతోంది.

2023 డిసెంబర్ 03-05 తేదీల్లో, మిచౌంగ్ తుపాను కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలు కురిశాయి. ఆ వర్షాల వల్ల ఏలూరు, తూర్పు గోదావరి, కాకినాడ, ప్రకాశం, నెల్లూరు, బాపట్ల, పల్నాడు, గుంటూరు జిల్లాల్లో ఎఫ్‌సీవీ పొగాకు పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఆంధ్రప్రదేశ్‌లో, ప్రస్తుత పంటల సీజన్‌లో, 75,355 హెక్టార్ల విస్తీర్ణంలో ఎఫ్‌సీవీ పొగాకును సాగు చేశారు. వర్షాల కారణంగా 14,730 హెక్టార్ల విస్తీర్ణంలో, అంటే దాదాపు 20% విస్తీర్ణంలో పంట దెబ్బతింది. ఎఫ్‌సీవీ పొగాకు పంట పంటలు కొట్టుకుపోవడం, మునిగిపోవడం, నీరు నిలిచి పాడైపోవడం, ఎండిపోవడం వంటి కారణాలతో ప్రభావితమైంది.

ఆంధ్రప్రదేశ్‌లో ఎఫ్‌సీవీ పొగాకు రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని, 'గ్రోవర్ వెల్ఫేర్ ఫండ్ ఆఫ్ పొగాకు బోర్డ్' నిధుల నుంచి రూ.10,000 వడ్డీ రహిత రుణాన్ని పొగాకు రైతులకు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. ఇది, ఆంధ్రప్రదేశ్ పంటల సీజన్ 2023-24 కోసం ఒక్కసారి మాత్రమే అనుమతించిన వడ్డీ రహిత రుణం. ఈ వడ్డీ రహిత రుణ మొత్తాన్ని, 2023-24 ఆంధ్రప్రదేశ్ పంట సీజన్‌లో సంబంధిత పొగాకు వేలం విక్రయాల నుంచి తిరిగి తీసుకుంటారు.

ప్రస్తుతం, కర్ణాటకలో ఎఫ్‌సీవీ పొగాకు వేలం జరుగుతోంది. ఈ రోజు వరకు, దాదాపు 85.12 మిలియన్ కిలోల ఎఫ్‌సీవీ పొగాకును కర్ణాటక ఇ-వేలం వేదికల ద్వారా ఇప్పటికే విక్రయించారు. పొగాకు రైతులు అందుకున్న సగటు ధర 12.49% పెరిగింది. అంటే గతేడాది కిలోకు రూ.228.01గా ఉంటే, ఇప్పుడు కిలోకు రూ.256.48 అందింది.కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం, ఎఫ్‌సీవీ పొగాకును పండించే రెండు తాలూకాలు మినహా మిగిలిన అన్నింటిని కరవు ప్రాంతాలుగా ప్రకటించింది. దీనివల్ల ఎఫ్‌సీవీ పొగాకు సాగుదార్ల జీవనోపాధి ప్రభావితమైంది. అందువల్ల, కర్ణాటక పంటల సీజన్ 2023-24 కోసం, నమోదిత సాగుదార్ల అదనపు ఉత్పత్తి ద నమోదుకాని సాగుదార్ల అనధికారిక ఉత్పత్తి విక్రయాలపై జరిమానాను కేంద్ర ప్రభుత్వం మినహాయించింది. ఆ మినహాయింపుతో కలిపి పొగాకు బోర్డుల వేలాల్లో ఎఫ్‌సీవీ పొగాకు విక్రయాలకు అనుమతి ఇవ్వాలని నిర్ణయించింది.

పరీక్షల ఒత్తిడి ఫలితాలను తారుమారు చేస్తుంది

- లయన్ కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 26:మార్చి 2024లో జరుగనున్న 10వ తరగతి పరీక్షలకు సంబందించి విద్యార్థినీవిద్యార్థులు మానసిక ఒత్తిడి లేదా భయానికి లోనయితే పరీక్షా ఫలితాలు తారుమారు అవుతాయని, ఆశించిన స్థాయిలో మార్కులు పొందడం కష్టమని వ్యక్తిత్వ వికాస శిక్షకులు, రచయిత లయన్ కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ రోజు గోదావరిఖని రెయిన్‌బో స్కూల్, శ్రీరామ విద్యానికేతన్ పాఠశాలల్లో లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం, రామగుండం మగువ క్లబ్బులు ఏర్పాటు చేసిన వేరు వేరు కార్యక్రమాల్లో 10వ తరగతి విద్యార్థులకు "పరీక్ష ఒత్తిడి నిర్వహణ" అను అంశంపై మాట్లాడుతూ మార్గనిర్దేశనం చేశారు. సెలబస్ పూర్తిగా చదవకపోవడం, తోటి విద్యార్థులతో పోల్చుకోవడం, తల్లితండ్రుల ప్రమేయం, చదువులో క్రమశిక్షణ కొరవడడం, స్మార్ట్ టెక్నిక్స్ పాటించక పోవడం, సమయపాలన పాటించకపోవడం, చదివే అలవాట్లు బలహీనంగా ఉండడం, ఫలితాల పట్ల అనవసర భయాలు, అతిగా ఆలోచిస్తూ ఏకాగ్రత కోల్పోవడం లాంటి కారణాలతో మానసిక ఒత్తిడి పెరుగుతుందని తెలియజేశారు. మానసిక ఒత్తిడి పెరిగితే నిద్ర సమస్యలు, జ్వరం, చెమటలు పట్టడం, తల తిరగడం, ఏకాగ్రత హరించడం లాంటి లక్షణాలు అనుభవంలోకి వస్తాయని తెలిపారు. పరీక్షల ఒత్తిడి తొలగాలంటే సమయపాలన క్రమశిక్షణ పాటించడం, ఇతరులతో పేల్చుకోకపోవడం, యోగా/ధ్యానం చేయడం, ఉల్లాసంగా గడపడం, సరిగ్గా నిద్రపోవడం, పోషకాహారం తీసుకోవడం, ప్రకృతితో మమేకం కావడం, ఇష్టమైన సంగీతాన్ని కొన్ని నిమిషాలు వినడం, సన్నిహితులతో అభిప్రాయాలను పంచుకోవడా లాంటి అభ్యాసాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం లయన్స్ క్లబ్, మగువ క్లబ్ నాయకులు లయన్ విజయ లక్ష్మి, లయన్ లక్ష్మి వాణి, లయన్ బంక కళావతి, లయన్ తిలక్ చక్రవర్తి, లయన్ డా ఏ లక్ష్మా రెడ్డి, పాఠశాలల భాద్యులు లయన్ అమరెందర్, లయన్ సూర్యదేవర జ్యోతి 200 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఝుగాడియా సైట్‌లో రెనోడిఎ్ ఉత్పత్తి ప్లాంట్ విస్తరణను పూర్తి చేసిన లానెక్సెస్ ఇండియా

హైదరాబాద్, ఫిబ్రవరి 26:స్పెషాలిటీ కెమికల్స్ కంపెనీ లానెక్సెస్ ఫిబ్రవరి 1, 2024న ఝుగాడియాలో తన రెనోడిఎ్ ప్రొడక్షన్ లైన్ విస్తరణను విజయవంతంగా పూర్తి చేసి, అమలులోకి తెచ్చింది. ఈ కొత్త కేంద్రంతో, కంపెనీ యొక్క రైన్ కెమిా బిజి నెస్ యూనిట్ తన ఉత్పత్తి సామర్థ్యాలని గణనీయంగా పెంచింది. భారత ఉపఖండం మరియు ఆసియా టైర్ మరియు రబ్బరు వస్తువుల మార్కెట్లలో పెరుగుతున్న డిమాండ్ ను ఇది తీర్చగలుగతుంది.కొత్త ఉత్పత్తి లైన్ అత్యాధునిక పరికరాలు, సాంకేతికతను కలిగి ఉంది. అధిక నాణ్య త సాంకేతికత టైర్ విడుదల ఏజెంట్లను మరింత సమర్థవంతంగా ఉత్పత్తి చేయడానికి ఇది లానెక్సెస్ కు వీలు కల్పిస్తుంది. ఈ సందర్భంగా లానెక్సెస్ సీఈఓ, బోర్డ్ ఆఫ్ మేనేజ్మెంట్ ఛైర్మన్ మథియాస్ జాచెర్ట్ మాట్లాడుతూ, "భారతదేశం మాకు ఒక ముఖ్యమైన ప్రాంతం. ఈ వ్యూహాత్మక మైలు రాయి ఈ ప్రాంతంలో మా విలువైన కస్టమర్ల పెరుగుతున్న డిమాండ్లను తీర్చడంలో మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఈ కొత్త కేంద్రం మా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంపొం దించడమే కాకుండా భారతీయ మార్కెట్ అపారమైన సామర్థ్యంపై మా విశ్వాసాన్ని కూడా ప్రదర్శిస్తుంది" అని అన్నారు.రీన్ కెమిా బిజినెస్ యూనిట్ గ్లోబల్ హెడ్ డా. జెన్స్ హెండ్రిక్ ఫిషర్ మాట్లాడుతూ, "ఝుగాడియా సైట్లో మా రెనోడిఎ్ ఉత్పత్తి శ్రేణి విస్తరణ లానెక్సెస్ ఇండియాకి ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఇది రబ్బరు పరిశ్రమకు నమ్మకమైన భాగస్వామిగా మా స్థానాన్ని బలోపేతం చేస్తుంది మరియు వినూత్నత, సుస్థిరత్వం పట్ల మా నిబద్ధతను ప్రదర్శిస్తుంది. కృషి, నిబద్ధతకు గాను జట్టుకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను" అని అన్నారు.

ఊహించని ప్రతికూలతల నుంచి రక్షణకే హెచ్ఎన్ఐల ప్రాధాన్యత

హైదరాబాద్, ఫిబ్రవరి 26: హెచ్ఎన్ఐలు టర్మ్ ఇన్సూరెన్స్ కవర్ కొనుగోలు చేయడానికి ముందు తమకు, తమపై ఆధారపడిన వారికి ఊహించని ప్రతికూలతల నుంచి రక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నారని పాలసీబజార్.కామ్ హెడ్ టర్మ్ ఇన్సూరెన్స్ రిషబ్ గార్గ్ తెలిపారు. సంపద సంరక్షణ, వారసత్వ భద్రతకు అనుగుణంగా కవరేజ్ మార్గాలను అందించే జీవిత బీమా సంస్థలు పాలసీలను అందిస్తున్నాయని పేర్కొన్నారు. భారతదేశంలో టర్మ్ ఇన్సూరెన్స్ ఆకర్షణలలో చెప్పుకోదగ్గ అంశం ఏమిటంటే.. గణనీయమైన కవరేజీని అందించినప్పటికీ దాని స్థోమత ఐదు 5 కోట్ల వంటి ముఖ్యమైన కవరేజ్ కోసం నెలవారీ ప్రీమియంలు తరచూ మూడు వేల నుంచి మూడు వేల ఐదు వందల వరకు ఉంటుందన్నారు. ఇది హెచ్ఎన్ఐలకు బలమైన జీవిత కవరేజీని నిర్ధారించడానికి ఖర్చుతో కూడుకున్న మార్గమన్నారు. వాస్తవానికి ఎఫ్వై 23లో టర్మ్ ఇన్సూరెన్స్ వ్యాపారంలో 25 శాతం హెచ్ఎన్ఐఎస్ ద్వారా జరిగిందన్నారు. పాలసీబజార్ అధ్యయనం ప్రకారం.. హెచ్ఎన్ఐ కొనుగోలుదారులు అత్యంత ఇష్టపడే కవర్ మొత్తం 1.75 కోట్లు అన్నారు. దాదాపు 50 శాతం కొనుగోలుదారులు ఈ కవరేజీని ఎంచుకున్నారని తెలిపారు. టెలి-మెడికల్ చెక్-అప్‌లను ప్రవేశపెట్టడం వల్ల ఎన్నారైలు గణనీయమైన కవరేజీతో టర్మ్ ఇన్సూరెన్స్ కొనుగోలు చేయడంలో మూడు రెట్లు పెరిగాయని చెప్పారు. భౌతిక తనిఖీలు సవాళ్లు ఎదుర్కొంటున్న దేశాల నుంచి ఈ పెరుగుదల ఏర్పడిందన్నారు. టెలి-మెడికల్ చెక్-అప్‌లు టర్నరౌండ్ సమయాన్ని తగ్గించడమే కాకుండా మొత్తం కస్టమర్ అనుభవాన్ని గణనీయంగా మెరుగుపరుస్తాయని పేర్కొన్నారు. వాస్తవానికి, పాలసీబజార్ అధ్యయనం ప్రకారం 75 శాతం మంది ఎన్ఆర్ఐ కస్టమర్లు హెచ్ఎన్ఐలు అన్నారు. 20 కోట్ల వరకు కవరేజ్ ఎంపికలను అందించడం ద్వారా, పరిశ్రమ హెచ్ఎన్ఐలకు సంబంధించిన గణనీయమైన ఆర్థిక కట్టుబాట్లు, ఆస్తులను పరిష్కరిస్తుందన్నారు. విస్తారమైన కవరేజీతో పాటు టర్మ్ ఇన్సూరెన్స్ హెచ్ఎన్ఐల మధ్య ప్రాధాన్యత ఎంపికగా మారిందన్నారు. తద్వారా వారి ఆర్థిక నష్టాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారం కల్పించిందని తెలిపారు. ఆర్థిక భద్రతపై పెరిగిన అవగాహన కారణంగా టర్మ్ ఇన్సూరెన్స్ మార్కెట్ హెచ్ఎన్ఐ ఆసక్తిని ఎదుర్కొంటోందని తెలిపారు. సమగ్ర కవరేజీ, పన్ను ప్రయోజనాలను కోరడం అనుకూలీకరించిన ప్లాన్‌లకు డిమాండ్‌ను పెంచుతుందన్నారు. మార్కెట్ అభివృద్ధి చెందుతున్న ల్యాండ్‌స్కేప్, పోటీతత్వ ఆఫర్‌లు సంపన్న వ్యక్తుల నిర్దిష్ట అవసరాలు, ప్రాధాన్యతలను తీర్చడం వల్ల అప్‌ట్రెండ్‌కు మరింత ఆజ్యం పోస్తున్నాయని తెలిపారు. టర్మ్ ఇన్సూరెన్స్ కొనుగోలు చేసేటప్పుడు థంబ్ నియమం బీమా చేయబడిన కుటుంబం ప్రస్తుత జీవనశైలిని కొనసాగించడానికి, భవిష్యత్తు కట్టుబాట్లను నెరవేర్చడానికి తగిన జీవిత రక్షణను పొందడమన్నారు. కొంతమంది హెచ్ఎన్ఐలు తమ ప్రస్తుత ఆస్తులను టర్మ్ ఇన్సూరెన్స్‌కు ప్రత్యామ్నాయంగా పరిగణించవచ్చన్నారు. ఇది లోపభూయిష్టంగా ఉందన్నారు. అత్యుత్తమ బాధ్యతలు, ద్రవ్యోల్బణం, పిల్లల ఉన్నత విద్య, వివాహం మొదలైన బాధ్యతలను పరిగణనలోకి తీసుకోవడంలో ఇది విఫలమవుతుందన్నారు. కవరేజీ అవసరమైనప్పుడు వ్యక్తులను సరిగ్గా సిద్ధం చేయదన్నారు. కవరేజ్ వ్యవధిని పరిగణనలోకి తీసుకుంటే, ప్రధాన ఆర్థిక బాధ్యతలు ముగిసే వరకు హెచ్ఎన్ఐఎస్ పదవీ విరమణ (60-65 సంవత్సరాలు) వరకు కవరేజీని ఎంచుకోవచ్చన్నారు. ప్రత్యామ్నాయంగా, పొడిగించిన కవరేజీని (75 లేదా 80 సంవత్సరాల వరకు) ఎంచుకోవడం వల్ల వారు ప్రియమైనవారి కోసం గణనీయమైన వారసత్వాన్ని వదిలివేయగలరన్నారు. రైడర్లు భద్రతా వలయాన్ని గణనీయంగా పెంచుతారన్నారు.

టీటీడీ ఉద్యోగులకు పాలకమండలి తీపి కబురు

తిరుపతి, ఫిబ్రవరి 26: తిరుమల, తిరుపతి దేవస్థానం పాలక మండలి సమావేశం చైర్మన్ కరుణాకర రెడ్డి అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఈ సమావేశంలో టీటీడీలో పనిచేస్తున్న కాంట్రాక్టు, సొసైటీ ఉద్యోగులపై వరాల జల్లు కురిపించారు. సుమారు 15 వేల మందికి జీతాలను పెంచుతూ బోర్డు తీర్మానం చేసింది. వీరికి రూ.3వేల నుంచి రూ.20 వేల వరకు వేతనం పెరుగుతుందని చైర్మన్ కరుణాకర రెడ్డి వెల్లడించారు.

పారిశుధ్య, పోటు, ఉగ్రాణం, వేద పాఠశాలలు, శిల్పకళాశాలతో పాటు వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఆరు వేల మంది కాంట్రాక్టు, సొసైటీ, సంభావన ఉద్యోగులకు (ఇఎజూశ్రీనీఎవవబ) జీతాలు పెంచుతున్నట్లు ఆయన తెలిపారు. రెగ్యులర్, రిటైర్డ్ ఉద్యోగుల 30 ఏండ్ల ఇంటి స్థలాల కలను నిజం చేసి ఇంటి స్థలాలు(ఊనీబీబవ వాతిబివబ) పంపిణీ చేయించారు. మిగిలిన 9 వేల 750 మందికి కూడా వారి కేడర్, సీనియారిటీ ని బట్టి జీతాలు పెంచుతూ సోమవారం జరిగిన బోర్డు సమావేశంలో ఆమోద ముద్ర వేశారు.

ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులందరికీ ఉద్యోగుల క్యాంటీన్లో భోజనం

టీటీడీ లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు తిరుమల ఎంప్లాయిస్ క్యాంటీన్‌లో రెగ్యులర్ ఉద్యోగులతో పాటు ఇక మీదట రాయితీ ధరలతో అల్పాహారం, భోజనం అందించడానికి సమావేశం నిర్ణయం తీసుకుంది.

మరికొన్ని నిర్ణయాలు :

-టీటీడీ ఆధ్యర్యంలో యేట ఫిబ్రవరి 24న తిరుపతి పుట్టినరోజు పండుగ నిర్వహణ

-టీటీడీ అటవీ విభాగంలో విధులు నిర్వహిస్తూ శ్రీ లక్ష్మీశ్రీనివాస మ్యాన్‌పవర్ కార్పొరేషన్‌లో ఉన్న ఉద్యోగులను తిరిగి వారి సొసైటీలకు బదిలీ చేసి, వారి వేతనాలు పెంచి, బస్సు పాసులు ఇచ్చేందుకు ఆమోదం

- తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో రూ.3.89 కోట్లతో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా లైటింగ్ ఏర్పాటు

-శ్రీలంకలోని కొలంబో పుట్టాలం జిల్లాలో వేంకటేశ్వరస్వామివారి ఆలయ నిర్మాణం. శ్రీలంకలో శ్రీ వేంకటేశ్వర స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించేందుకు నిర్ణయం.

-లడ్డూప్రసాదాల తయారీకి శ్రీవారి పోటులో అదనంగా మరో 15 మంది పోటు సూపర్‌వైజర్ల పోస్టుల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం

- తిరుమలలోని పాపవినాశనం, ఆకాశగంగ, కుమారధార, పసుపుధార, ఇతర ప్రాంతాల్లోని 682 మోటార్ పంపు సెట్ల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటుకు రూ.3.15 కోట్లు

-తిరుపతిలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారి ఉత్సవమూర్తులకు నూతన బంగారు కవచాల తయారీకి ఆమోదం.

- టీటీడీ ఆస్థాన సిద్ధాంతి తంగిరాల వెంకటకృష్ణ పూర్ణప్రసాద్ సిద్ధాంతి పదవీ కాలాన్ని మరో మూడు సంవత్సరాలు పొడిగింపు

-జమ్మూలో నిర్మించిన శ్రీవారి ఆలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి హెచ్ఆర్ఏ పెంపు

ఏపీపీఎస్సీ గ్రూప్-2 ప్రిలిమ్స్ కీ విడుదల..

హైదరాబాద్, ఫిబ్రవరి 26:ఏపీపీఎస్సీ గ్రూప్-2 ప్రిలిమినరీ పరీక్ష ప్రైమరీ కీ విడుదలైంది. 897 గ్రూప్-2 పోస్టుల భర్తీకి ఫిబ్రవరి 25న రాష్ట్రవ్యాప్తంగా 1327 కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు 4,63,517 మంది హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోగా.. 4,04,037 (87.17%) మంది అభ్యర్థులు హాజరయ్యారు.

ఐదు నుంచి ఎనిమిది వారాల్లో స్క్రీనింగ్ టెస్ట్ ఫలితాలు వెలువడే అవకాశం ఉందని ఏపీపీఎస్సీ అధికారులు తెలిపారు. ఏపీపీఎస్సీ గ్రూప్-2 మెయిన్ పరీక్ష జూన్/జూలైలో నిర్వహించే అవకాశం ఉంది. ప్రిలిమినరీ కీపై అభ్యంతరాలు ఉన్న ఎవరైనా ఫిబ్రవరి 27 నుండి 29 వరకు ఆన్‌లైన్‌లో మాత్రమే సమర్పించాలని ఏపీపీఎస్సీ సూచించింది.పోస్టు/వాట్సప్/ఎస్ఎంఎస్/ఫోన్/వ్యక్తిగతంగా సమర్పించడం పరిగణించబడదని ఏపీపీఎస్సీ వివరించింది.

ఆహ్వానము

జివిఆర్ కల్చరల్ ఫౌండేషన్

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

నవరత్న మహిళా పురస్కారాల ప్రదానోత్సవం

ముఖ్య అతిథి :
శ్రీ పి. విజయబాబు
అధ్యక్షులు,
ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం,
ఆంధ్ర ప్రదేశ్ భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ.

సభాధ్యక్షులు
లయన్ డా॥ చిల్లా రాజశేఖర్ రెడ్డి
పారిశ్రామికవేత్త

సభాప్రారంభం
శ్రీ జమలాపురం రాధాకృష్ణ
లఘుచిత్ర నిర్మాత

సంగీత కళాకారుల సత్కారం
డా॥ టి. విజయభాస్కరరెడ్డి
న్యాయవాది, ప్రొఫెషర్ (న్యాయశాస్త్రం)

పురస్కార స్వీకర్తల స్వాగత సత్కారం
శ్రీమతి రామరాజు లక్ష్మీశ్రీనివాస్
డా॥ సి. నారాయణరెడ్డి
సుర్లకంకణ స్వీకర్త, ప్రముఖ వీణా విద్వాంసురాలు, గుంటూరు

అతిథుల సత్కారం
డా॥ లయన్ ఎస్. రామచంద్